RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :270 || హైదరాబాద్ || శుక్రవారం, డిసెంబర్ 13, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12




## నాలుగు రోజుల పాటు
# ధరణి సేవలు బంద్

**డేటాబేస్ వర్షన్ అప్‌గ్రేడ్ చేయనున్న నేపథ్యంలో ధరణి సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటన**

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజుల పాటు ధరణి పోర్టల్ సేవలు బంద్ కానున్నాయి. డేటాబేస్ వర్షన్ అప్‌గ్రేడ్ చేయనున్న నేపథ్యంలో ధరణి సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి అప్‌గ్రేడేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నెల 16వ తేదీ సోమవారం ఉదయానికి ఈ అప్‌గ్రేడేషన్ ప్రక్రియ ముగియనుంది. కాబట్టి ఈ మధ్యకాలంలో ధరణి సేవలు అందుబాటులో ఉండవని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నిజానికి గత మూడు రోజుల నుంచే ధరణి సేవల్లో తీవ్ర అంతరాయం ఏర్పడింది. బుధవారం నుంచి ధరణి ఓటీపీలు కూడా రావడం లేదని మీ సేవా నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. అంతకంటే ముందు రెండు రోజులు ధరణి పోర్టల్ ద్వారా కేవలం సేల్ డీడ్ మాత్రమే అయ్యాయని చెబుతున్నారు. టీఎం 33, గిఫ్ట్ డీడ్స్ వంటి మాడ్యుల్స్ పనిచేయలేదని అంటున్నారు.

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

- ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి..
- కేంద్ర మంత్రులతో కీలక భేటీ..
- ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి
- కిషన్ రెడ్డిని కలిసినప్పుడు సీఎం వెంట కాంగ్రెస్ ఎంపీలు
- వరుసగా కేంద్రమంత్రులను కలుస్తున్న ముఖ్యమంత్రి



హైదరాబాద్

కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం తెలంగాణకు రావాల్సిన నిధులు, ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం వరుసగా కేంద్రమంత్రులను కలుస్తున్నారు. ఇందులో భాగంగా సాయంత్రం కిషన్ రెడ్డిని కలిశారు.
కిషన్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పారు. రేవంత్ రెడ్డికి కూడా కిషన్ రెడ్డి శాలువా కప్పారు. అనంతరం ఇరువురు కాసేపు వివిధ అంశాలపై మాట్లాడుకున్నారు. ఈ భేటీలో కాంగ్రెస్ ఎంపీలు కూడా పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆ తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఆ తర్వాత కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ కానున్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పెద్దలను సీఎం రేవంత్ రెడ్డి కలవనున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఏడాది పాలనలో సాధించిన రాష్ట్ర ప్రగతిపై ఆయన కాంగ్రెస్ అధిష్ఠానానికి సమగ్ర నివేదిక ఇవ్వనున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లోని తన నివాసంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులతో మంగళవారం సీఎం చర్చలు జరిపారు. ఈ మేరకు ఏడాది పాలనకు సంబంధించి సమగ్ర నివేదికను రూపొందించినట్లు తెలుస్తోంది. బుధవారం బంధువుల వివాహ వేడుకలో పాల్గొనేందుకు ఆయన రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎంకు విమానాశ్రయంలో ఆ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు గోవింద్‌సింగ్, సీఎల్పీ నేత తికారం జల్లి, ఎమ్మెల్యే అమిత్ చరణ్‌లు ఘనస్వాగతం పలికారు. వివాహ వేడుకల అనంతరం నేడు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ చేరుకున్నారు. ఇవాళ పలువురు కేంద్ర మంత్రులను కలిసి అనంతరం శుక్రవారం నాడు ఢిల్లీ పెద్దలను కలవనున్నారు. ప్రగతి నివేదికలో భాగంగా గ్యారెంటీల అమలుతోపాటు రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ తదితర పథకాల అమలు, కులగణన వంటి అంశాలను అధిష్ఠానానికి వివరించనున్నారు. ఈ క్రమంలోనే మంత్రివర్గ విస్తరణపైనా అధిష్ఠానం పెద్దలతో చర్చించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. మరోవైపు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. సీఎంతో కలిసి పలువురు కేంద్ర

## లగచర్ల రైతుకు బేడీపై
# సీఎం సీరియస్

- రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆస్పత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై సీఎం ఆగ్రహం
- రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సిన అవసరం ఏంటని అధికారులపై సీఎం ఫైర్
- ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ





హైదరాబాద్

లగచర్ల రైతుకు బేడీల ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆస్పత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి అధికారులను ఆరా తీశారు. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సిన అవసరం ఏంటని అధికారులపై సీఎం ఫైర్ అయ్యారు. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి చర్యలను సహించేదిలేదని




## జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం

- ఈ సమావేశాల్లోనే సభ ముందుకు బిల్లు
- బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందడమే తరువాయి
- విస్తృత సంప్రదింపుల కోసం జేపీసీ సిఫార్సు చేసే అవకాశం
- ఈ బిల్లుపై చర్చించేందుకు అన్ని రాష్ట్రాల అసెంబ్లీల స్పీకర్లనూ ఆహ్వానించనున్నట్టు సమాచారం.
- 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్ విషయంలో కీలక నిర్ణయం

## ఉద్యోగుల సమయపాలనపై
# ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



- అమలులోకి వచ్చిన ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్
- మధ్యాహ్నం 12 గంటలు దాటినా కొందరు ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడంపై మంత్రులు ఆగ్రహం
- ఫేస్ రికగ్నిషన్‌కు సంబంధించి సీఎస్ శాంతి కుమారి ఇప్పటికే ఆదేశాలు జారీ
- ఇకపై ఫేషియల్ రికగ్నేషన్ విధానంపైనే రోజువారి అటెండెన్స్ నమోదు

హైదరాబాద్

తెలంగాణ సచివాలయంలో గురువారం నుంచి ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్ అమలులోకి వచ్చింది. మధ్యాహ్నం 12 గంటలు దాటినా కొందరు ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడంపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉద్యోగుల సమయపాలనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఫేస్ రికగ్నిషన్‌కు సంబంధించి సీఎస్ శాంతి కుమారి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఇకపై



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు
- ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో మరోసారి కాల్పుల మోత
- 12 మంది మావోయిస్టులు మృతి
- ఘటనా స్థలంలో భారీగా ఆయుధాల స్వాధీనం

## మంత్రివర్గ విస్తరణపై
# హైకమాండ్‌దే నిర్ణయం

- భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు
- ఢిల్లీలో ఈరోజు రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు. తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని
- వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదు
- రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించాం



ఢిల్లీ

మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు మల్లు భట్టి విక్రమార్క ఇవాళ(గురువారం) ఢిల్లీలో అల్పాహారం ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఢిల్లీలో ఈరోజు రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు. తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదని చెప్పారు.



## దేశంలో రోజు రోజుకూ యాక్సిడెంట్ల సంఖ్య పెరుగుతుంది

- కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ
- రోడ్డు ప్రమాదాలపై అంతర్జాతీయ సమావేశాల్లో చర్చలు జరిగే సమయంలో తన ముఖాన్ని దాచుకోవాల్సి వస్తోంది
- భారత్‌లో మనుషుల ప్రవర్తన మారాల్సిన అవసరం ఉంది
- సమాజం చాలా మారాలి.. రోడ్డు రూల్‌ను అందరూ గౌరవించాలి
- రోడ్లపై ట్రక్కుల పార్కింగ్ వల్ల ప్రమాదాలు జరుగుతుంది

## సంపాదకీయం

### వృద్ధుల సంరక్షణ ఒక సవాలేనా?

భారతదేశంలో వృద్ధుల జనాభా అనూహ్యంగా పెరుగుతోంది. అరవై ఏళ్లు దాటిన వృద్ధుల జనాభా 2021 నాటికి మొత్తం జనాభాలో 10.1 శాతం ఉండగా, 2036 నాటికి 15 శాతానికి, 2050 నాటికి 20.8 శాతానికి పెరుగుతుందని 'ఇండియా ఏజింగ్ రిపోర్టు 2023' అంచనాగా వెల్లడించింది. అయితే వృద్ధులకు తగినట్టు నగరాలు, గ్రామాల్లో వాతావరణం ఉండడం లేదు. నీరు, గాలి అంతా కలుషితమై చాలా సమస్యలను తెచ్చిపెడుతోంది. స్వల్ప, మధ్య ఆదాయ దేశాల్లోని ప్రజలు 89 శాతం కాలుష్యాన్ని భరిస్తున్నారు. కాలుష్య పీడిత ప్రాంతాల్లో వృద్ధుల బతుకు నరకయాతన అవుతోంది. నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో వాయు కాలుష్యంతో ఏటా 4.2 మిలియన్ల అకాల మరణాలు సంభవిస్తున్నాయని 2019లో చేపట్టిన అధ్యయనంలో వెల్లడైంది. హృదయ, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్‌లకు కారణమయ్యే కాలుష్య సూక్ష్మకణాల బారిన పడడం వల్లనే ఈ మరణాలు సంభవిస్తున్నాయని అధ్యయనాల్లో నిర్ధారణ అయింది. 60 ఏళ్లు దాటిన వృద్ధుల్లో కాలుష్యం వల్ల వారి దైనందిన జీవన కార్యకలాపాలు సాగడం లేదని ఒక కొత్త అధ్యయనం వెల్లడించింది. అమెరికాలో సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు సగటున 15,411 మందిపై నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయి. అరవై ఏళ్లు పైబడిన వారిలో కనీసం 48 శాతం మంది కాలుష్యానికి గురి కావడం వల్ల రోజువారీ కార్యకలాపాలను నిర్వహించ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అధ్యయనంలో తేలింది. వాయు కాలుష్య ప్రభావాన్ని పరిశీలిస్తే పర్టిక్యులేట్ మ్యాటర్ (పిఎం2.5, మరియు పిఎం 102.5)తోపాటు నైట్రొజన్ డయాక్సైడ్ (ఎన్ఒ2) అధిక సాంద్రతలు వృద్ధుల దైనందిన కార్యకలాపాలకు తీవ్ర రిస్కు కలిగించేవిగా ప్రభావం చూపిస్తున్నాయి. వాయు కాలుష్యం వల్ల వచ్చే ఇబ్బందులను వృద్ధుల్లో చాలా మంది అంతగా పట్టించుకోవడం లేదు. పిఎం2.5, పిఎం 10, నైట్రొజన్ డయాక్సైడ్ వంటి వాయు కాలుష్య రేణువులను పీల్చడం వల్ల ఊపిరితిత్తుల్లో మంటపుట్టి ఆక్సీకరణ ఒత్తిడికి దారి తీస్తుందని నగరాల్లో డాక్టర్లు వెల్లడించారు. శరీరం లోని కండరాలు నీరసపడి పోతాయని చెప్పారు. శ్వాసకోశ వ్యవస్థ మాత్రమే కాదు, శరీర వ్యవస్థ కూడా దెబ్బతింటుందని పేర్కొన్నారు. 65 ఏళ్లు కన్నా ఎక్కువ వయసు ఉన్న వారు అవయవ పనితీరులో, రోగ నిరోధక స్థితిస్థాపకతలో సహజమైన క్షీణతను అనుభవిస్తున్నారని చెప్పారు. ఈ వయసు వారు గుండెజబ్బులు, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, మధుమేహం వంటి వ్యాధుల పీడితులై గడుపుతున్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ నిర్వహించిన లాంగిట్యూడినల్ ఏజింగ్‌స్టడీ ఆఫ్ ఇండియా 2021 నివేదిక భారత దేశం లోని వృద్ధాప్య జనాభా ఎదుర్కొంటున్న పరిస్థితులు బయటపెట్టింది. ఈ నివేదిక ప్రకారం 75 శాతం మంది వృద్ధులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు.. ఇంకా 24 శాతం మంది డైలీ లివింగ్ కార్యకలాపాల్లో (ఎడిఎల్ ) కనీసం ఒక పరిమితిని కలిగి ఉన్నారు. 48 శాతం మందికి తమ దైనందిన వ్యవహారాల్లో ఎవరో ఒకరి సహాయం కావలసి వస్తోంది. కుటుంబాల ఆసరా లేక ప్రతి ముగ్గురిలో ఒకరు కుంగుబాటుకు గురవుతున్నారు. 32 శాతం మంది అసంతృప్తి జీవితాన్ని గడుపుతున్నారు. సామాజిక రక్షణకు సంబంధించి 18 శాతం మంది వృద్ధులకు మాత్రమే ఆరోగ్య బీమా ఉంటోంది, 28 శాతం మంది వృద్ధులకు రాయితీల గురించి తెలిసినా, 70 శాతం మంది వృద్ధులు రోజువారీ అవసరాల కోసం ఇతరులపై ఆధారపడుతున్నారు. 78 శాతం మంది ఎలాంటి పెన్షన్ సౌకర్యం లేకుండా జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో వృద్ధుల సంరక్షణ సేవలు అందించే ఎల్డర్ కేర్ స్టార్టప్ ( అంకుర పరిశ్రమ)లు తెరమీదికి వస్తున్నాయి. ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి ఎదురైన తరువాత వృద్ధుల సంరక్షణ ఆయా కుటుంబాలకు ఒక సమస్యగా తయారైంది. అందువల్ల వృద్ధుల సంరక్షణ కేంద్రాలను ఆశ్రయించడం తప్పనిసరి అవుతోంది. ఈ సంరక్షణ కేంద్రాలన్నీ కేవలం సేవా సంస్థల్లా కాకుండా ఎంతో కొంత నగదు చెల్లింపుల ఆధారంగా పనిచేస్తుంటాయి. అయితే పేదలైన వృద్ధులకు ఈ ఎల్డర్ కేర్ స్టార్టప్‌ల నుంచి సాయం పొందడం సాధ్యం కాదు. ఎందుకంటే ఇవి ఒక విధంగా వాణిజ్యపరమైన సంస్థలు అయినందున ప్రతినెలా వారు ఛార్జీ చేసిన మేరకు డబ్బు వెచ్చించ వలసి వస్తుంది. ఆర్థికంగా స్థితిమంతులైన కుటుంబాలలో వృద్ధులను సంరక్షించడానికి ప్రయివేట్ రంగంలో అనేక స్టార్టప్(అంకుర పరిశ్రమ)లు ఉన్నాయి. పేషెంట్ కేర్, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్‌వరకు సకల సౌకర్యాలు సమర్థవంతంగా ఇవి అందజేయగలుగుతాయి. వైద్యులు, నర్సులు అందుబాటులో ఉండి వృద్ధుల ఆరోగ్యభద్రతను నిర్వహిస్తుంటారు. పాశ్చాత్య దేశాల్లో ఒంటరి వారైన వృద్ధులకు ఈ స్టార్టప్ కేర్ సెంటర్ల ద్వారా సంరక్షణ అందించాలంటే నెలకు రూ.90,000 వరకు ఖర్చు చేయవలసి వస్తుంది. అలాగే వృద్ధులైన తల్లిదండ్రులకు సంరక్షణ కోసం నెలకు రూ.2 లక్షల వరకు భరించవలసి వస్తుంది. రానున్న 30 ఏళ్ల లో ఈ ఖర్చు అమాంతంగా పెరిగే అవకాశం ఉంది. మనదేశంలో వృద్ధుల సంరక్షణ కేంద్రాలు సేవా దృక్పథంతో నామమాత్రంగా నెలకు రూ.15,000 నుంచి 25,000 వరకు ఛార్జి చేస్తున్నాయి. అయినా ఆమేరకు కూడా చెల్లించలేని నిరుపేద వృద్ధులు దేశంలో చాలా మంది ఉన్నారు. సగటు భారతీయులకు ఈ సేవల ఖర్చు తగ్గించాలనుకోవడం ఒక సవాలే. వృద్ధుల సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురాడానికి ఆర్థిక అడ్డంకులను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పరంగా వయోవృద్ధుల సంరక్షణకు, ఆరోగ్య భద్రతకు తగిన ప్రణాళికలు అమలు చేయడం తప్పనిసరి అని సామాజిక సేవా సంస్థలు సూచిస్తున్నాయి.

# నయా ఉదారవాదం మెరుగైనదా!

అన్ని విమర్శలూ మత విమర్శతో ప్రారంభం కావాలని మార్క్స్ ఒక సందర్భంలో అన్నాడు. అదే మాదిరిగా ఆర్థికాంశాలకు సంబంధించి ప్రస్తుత కాలంలో విమర్శ జీడీపీతో మొదలు కావాలి. జీడీపీ అనే భావనతో సహా, దానికి సంబంధించిన గణాంకాలు మొత్తం బూటకమే. ఆ ప్రాతిపదిక దోపిడీ అనే ఒక లక్షణాన్ని గుర్తించదు. ఉదాహరణకు: మొఘల్ చక్రవర్తి, అతడి అధికార గణం పొందే ఆదాయాన్ని దేశానికి వాళ్లు అందించిన సేవలకు ప్రతిఫలం అని జీడీపీ అంటుంది. వాళ్లు పొందే మొత్తాన్ని దేశపు మొత్తం చేసిన ఉత్పత్తికి అదనంగా కలిపి జీడీపీని లెక్కిస్తుంది. నిజానికి అది దేశ ఉత్పత్తి నుండి ఆ మొఘల్ చక్రవర్తి, తదితరులు చేజిక్కించుకున్న భాగమే. కాని దానిని కూడా ఉత్పత్తిలో భాగం అని లెక్కించడం ద్వారా రెండింతలుగా చూపిస్తుంది. ఇది తప్పు. కాని నయా ఉదారవాద సమర్థ కులు ఆ విధంగానే లెక్కించి ఆ కాలం చాలా గొప్పగా అభివృద్ధి చెందినట్టు చిత్రిస్తారు. అదే విధంగా నయా ఉదారవాద విధానాలకు పూర్వం ఉనికిలో ఉండిన (ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ నడిచిన) కాలంలో కన్నా నయా ఉదారవాద కాలంలో జీడీపీ వృద్ధిరేటు చాలా ఎక్కువగా ఉందని, అంతకు పూర్వపు కాలంలోని 40 ఏండ్లలో భారత దేశ ఆర్థిక పురోగమనం చాలా మందకొడిగా సాగిందని చెప్తూ నయా ఉదారవాద విధానాల కాలం లోనే దేశాభివృద్ధి వేగం పుంజు కున్నట్టు చెప్పుకుంటారు. ఒకానొక కాన్ఫరెన్సులో నేను, నా సహచరుడు సంయుక్తంగా సమర్పించిన పత్రాన్ని విమర్శిస్తూ ఐఎంఎఫ్ డైరక్టర్ ఇదే విధంగా నయా ఉదారవాద కాలంలోనే మన దేశ ఆర్థికాభివృద్ధి వేగంగా జరిగిందంటూ వ్యాఖ్యానించాడు. అయితే ఆ సందర్భంలో ఆయన జిడిపి గురించి ప్రస్తావించలేదు. 1960, 70 దశకాల్లో మన దేశంలో ఎక్కడ చూసినా ఎంతసేపూ అంబాసిడర్ కార్లు లేదా ఫియట్ కార్లు మాత్రమే కనిపించేవని, అదే నయా ఉదారవాద విధానాలు అమల్లోకి వచ్చాక చాలా స్టైలిష్‌గా ఉంటూ వేగంగా దూసుకుపోయే కార్లు కనిపిస్తున్నాయని అన్నారు. ఒక పేరున్న ఆర్థికవేత్త అయినప్పటికీ, ఆ ఐఎంఎఫ్ డైరక్టర్ సాంఘిక సంక్షేమం అంటే ఏమిటో అర్థం చేసుకోలేకపోయాడని నాకర్థమైంది.

అయితే జీడీపీ ప్రమాణాన్ని సమర్థించే వాదనలను అంత తేలికగా తీసిపారేయకూడదు. ఉత్పత్తి అయిన సంపద ఏ విధంగా పంపిణీ అవుతోందన్న అంశాన్ని కాని, సాంఘిక సంక్షేమం ఎలా అమలౌతోందన్న అంశాన్ని కాని జీడీపీ సూచించదు. అందుచేత కేవలం జీడీపీనే కొలబద్దగా తీసుకుని నయా ఉదారవాద విధానాలు మెరుగైనవా లేక వాటికన్నా అంతకు మునుపు అమలు జరిగిన విధానాలే కాస్త నయమా అన్నది నిర్ధారించకూడదని నా అభిప్రాయం. నయా ఉదారవాద కాలంలో ఆదాయాల్లో అసమానతలు తగ్గకపోగా మరింత పెరిగాయని, దిగువ స్థాయి ప్రజల పరిస్థితులు మరింత దిగజారాయని మనకి ఇప్పటికే స్పష్టంగా తెలుసు. అందుచేత ఇక్కడ ప్రశ్న ఏమంటే నయా ఉదారవాద కాలంలో అత్యధిక ప్రజానీకం జీవన స్థితిగతులు అంతకు మునుపటి కాలంలో కన్నా మెరుగు పడ్డాయా లేక దిగజారాయా అన్నదే. నా అభిప్రాయం దిగజారాయనే. అంతేకాక, నయా ఉదారవాద కాలంలో జీడీపీ వృద్ధిరేటు నమోదైనదానిని కూడా అతిగా చేసి చూపించారు. చాలా మంది పరిశోధకులు సైతం ఈకాలంలో జీడీపీ వృద్ధిరేటును అతిగా అంచనాలు వేశారని, అందుచేత ఆర్థికవృద్ధి రేటును కూడా అతిగా అంచనా వేశారని వాదిస్తు న్నారు. కేంద్ర ప్రభుత్వానికి గతంలో ముఖ్య ఆర్థిక సలహాదారుడిగా పని చేసిన అరవింద్ సుబ్రమణియన్ వారిలో ఒకరు. 2011 -12 నుంచి 2016-17 మధ్య కాలంలో భారతవేశపు వృద్ధి రేటు ప్రతీయేటా కనీసం 2.5 శాతం అదనంగా లెక్కించారని ఆయన అన్నారు. 2011-12లోనే జీడీపీ అంచనాలకు కొత్త ప్రాతిపదికను ఉపయోగించడం మొదలు పెట్టారు. ఇప్పటిదాకా అదే ప్రాతిపదికను కొనసాగిస్తున్నారు. అందుచేత అంతకు ముందు కాలంతో పోల్చితే నయా ఉదారవాద కాలంలో జీడీపీ వృద్ధిరేటు వాస్తవానికి 1 శాతం లేదా 1.5 శాతానికి మించదు. మరోపక్క ఆదా యాలలో అసమానతలు నిస్సందేహంగా పెరిగిపోయాయి. అంటే సామాన్య ప్రజల ఆదాయాలలో పెరుగుదల ఏమీ లేదన్నట్టే. అందుచేత ఆ సామాన్య ప్రజల కోణం నుంచి చూసినప్పుడు నయా ఉదారవాద కాలం సాధించిన విజయం ఏమీ లేదు. పైగా పెరిగిన అసమానతలు దేశంలోని ప్రజాతంత్ర వ్యవస్థల్ని, సమానత్వ విలువల్ని దెబ్బతీశాయి.

అంతేకాదు. ప్రజల జీవన పరిస్థితులు దిగజారిపోయాయన్న విషయాన్ని ధృవపరిచే ప్రత్యక్ష ఆధారాలు మన దగ్గర ఉన్నాయి. 20వ శతాబ్దపు తొలి సంవత్సరాలలో (1900 తర్వాత) బ్రిటిష్ వారి పెత్తనంలో భారతదేశం ఉన్నప్పుడు తలసరి ఆహార ధాన్యాల లభ్యత 200 కిలోలు. మనకు స్వతంత్రం వచ్చేనాటికి అది కాస్తా 137 కిలోలకు పడిపోయింది. వలస పాలన కొనసాగిన ఆ 50 సంవత్సరాల కాలంలో ఏకంగా 31 శాతం పడిపోయింది! నయా ఉదారవాద పండితులు ప్రస్తుతం తూర్పారబడుతున్న కాలంలో (అంటే ప్రభుత్వ నియంత్రణతో ఆర్థిక వ్యవస్థ 1960 -1980 కాలం) ఇది 186.2 కిలోలకు పెరిగింది. ఇది తప్పకుండా గణనీయమైన పెరుగుదల. కాని 20వ శతాబ్దపు ప్రారంభ సంవత్సరాల నాటి స్థాయికి చేరలేదు. నయా ఉదారవాద విధానాలు అమలవడం తర్వాత 2008 వరకూ దీర్ఘకాలం పాటు తలసరి ఆహారధాన్యాల లభ్యత పడిపోతూ వచ్చింది. ఆ తర్వాత కొంతపెరిగి, 2019-20లో 183.14 కిలోలకు చేరింది. 1991 నాటి స్థాయిని 2020-21లో మాత్రమే దాటి 186.77 కిలోలకు చేరింది. 2021-22లో కాస్త పెరిగి 187.13 కిలోలకు చేరింది. ఆహారధాన్యాల లభ్యత అనేది అభివృద్ధిని మదింపు చేసే ఒక ముఖ్యమైన ప్రమాణం. ఆ ప్రమాణం రీత్యా చూస్తే ఎదుగూ బొదుగూ లేకుండా నయా ఉదారవాద కాలంలో స్తంభించి పోయింది. 2022-23లో కోవిడ్ సహాయం కింద తలా ఐదు కిలోలు అందించిన కారణంగా తలసరి ఆహార ధాన్యాల లభ్యత మరికాస్త పెరిగింది. అయితే దీనిని వృద్ధికి సంకేతంగా పరిగణిం చలేం. ఎందుకంటే ఉన్న ఆహార ధాన్యాల నిల్వలను కరగబెట్టి ప్రజలకు పంచారే తప్ప అదనపు ఉత్పత్తి ఏమీ సాధించలేదు. ఇప్పటివరకూ మనం ఆహారధాన్యాల సగటు లభ్యత ఆధారంగానే చర్చించాం. అందులో ఏయే తరగతులకు ఎంతెంత అందుతోంది అన్నది చూడాలి. ఒకపక్క ఆదాయాల్లో అసమానతలు పెరుగుతున్నప్పుడు అధికాదాయ వర్గాల్లో ఆహారధాన్యాల లభ్యత, వినియోగం పెరుగుతుంది. అదే విధంగా అల్పాదాయ వర్గాల్లో ఆ లభ్యత, వినియోగం తగ్గుతాయి. ఫలితంగా అల్పాదాయ వర్గాల ప్రజలకు పౌష్టికాహారం అందకుండాపోతుంది. ఈ విష యాన్ని ధృవీకరించే ఆధారాలు ఉన్నాయి. 1970 దశకంలో అప్పటి ప్లానింగ్ కమిషన్ గ్రామీణ ప్రాంతాలలో 2200 క్యాలరీలు, పట్టణ ప్రాంతాలలో 2100 క్యాలరీలు శక్తిని ఇచ్చే ఆహారాన్ని ప్రతీ ఒక్క వయోజనులూ పొందగలిగి వుండాలని కనీస ప్రమాణాన్ని నిర్ణయించారు. అంతకు తక్కువ మోతాదులో పొందుతున్న వారంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్టే పరిగణించారు. 1973-74 లో గ్రామీణ ప్రాంతాలలో ఆ కనీస ప్రమాణం ప్రకారం ఆహారం పొందలేక పోతున్నవారు 56.4 శాతం ఉండేవారు. 1993-94 నాటికి వారు 58 శాతం అయ్యారు. అంటే నయా ఉదారవాద విధానాలు అమలు అవడానికి మునుపు గ్రామీణ పేదరికం స్థాయిలో పెద్దగా మార్పు లేదు. పేదరికం పెరగనూ లేదు, తగ్గనూ లేదు అని చెప్పవచ్చు.

ప్రమాదకరమైన రోగం ప్రబలినప్పుడు ఒక వ్యక్తి తన గ్రామంలో ఉండే భూతవైద్యుడి మీద ఆధారపడలేదు. ఆధునిక వైద్యాన్ని ఆశ్రయించక తప్పదు. ఆ సందర్భంలో రోజువారీ ఆహారం మీద పెట్టే ఖర్చు తగ్గించుకోవడం అనివార్యం. అతడు ఆధునిక వైద్యం మీద ఖర్చు చేయగలుగుతున్నాడు గనుక అతని ఆర్థిక స్థితి మెరుగుపడిందని నిర్ధారించలేం కదా. పైగా ఆధునిక వైద్యపు ఖర్చులు విచ్చలవిడిగా పెరిగిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. ఇంగ్లాండ్ చక్రవర్తి 7వ హెన్రీ ఒక గాయం అల్సర్‌గా మారి సెప్టిక్ అయినందువలన మరణించాడు. అప్పటికి యాంటీ బయాటిక్స్ ఇంకా కనుగొనలేదు. ఇప్పుడు ఒక సామాన్యుడు ఆ యాంటీ బయాటిక్స్‌ను వాడగలుగు తున్నాడు. కాబట్టి ఈ సామాన్యుడు ఆనాటి 7వ హెన్రీ చక్రవర్తి కన్నా మెరుగ్గా జీవిస్తున్నాడని ఎవరైనా అనగలరా? తన జీవితంలో ఎప్పటికప్పుడు మారుతూ వుంటే పరిస్థితులను బట్టి తన వినిమయాన్ని మార్చుకోవడం అనివార్యం. అయితే, ఆ క్రమంలో ఆహారధాన్యాల వంటి కనీస అవసరాల వినిమయాన్ని సైతం తగ్గించుకోవలసిన పరిస్థితి ఉందా? లేదా? అన్నదానిని బట్టి అతడి జీవన స్థాయి మెరుగు పడిందో లేదో నిర్ధారించగలం. ఇలా నిర్ధారించే క్రమానికి ఆహారధాన్యాల లభ్యత అన్నది ఒక స్పష్టమైన ప్రమాణం. ఆ లభ్యత తగ్గుతోందీ అంటే సామాన్యుల జీవన ప్రమాణాలు మెరుగుపడడం లేదనే లెక్క. నయా ఉదారవాద విధానాలకు పూర్వపు కాలంలో సామాన్యుల జీవన స్థితిగతులు ఎంతో కొంత మెరుగు పడ్డాయి. ఒకవైపు వారికి ఆహారధాన్యాల లభ్యతా పెరిగింది. మరోవైపు ఆధునిక సరుకులను వారు పొందగలగడం కూడా పెరిగింది. అయితే ఇదేమీ చాలా గొప్ప అభివృద్ధి అని చెప్పలేం. కాని, నయా ఉదారవాద కాలంలో మాత్రం పౌష్టికాహార లేమీ పెరిగిపోతోంది. జీవన పరిస్థితులూ దిగజారిపోతున్నాయి. జీడీపీ గణాంకాలను చూపిస్తూ ఈ మౌలిక సత్యాన్ని మరుగుపరచలేరు.

# చిత్రం పేరే ఇంటి పేరుగా స్థిర పరుచుకున్న నాటి నటి జానకి

నటించిన తొలి చిత్రం పేరునే ఇంటి పేరుగా స్థిర పరు చుకున్న తెలుగు నటి ఆమె. నందమూరి, అక్కినేని, ఎం.జి. ఆర్, శివాజీ గణేశన్ తదితర అగ్ర హీరోలతో హీరోయిన్ గా నటించింది. తెలుగుతో పాటు ఇతర భాషల చిత్రాలలోనూ విభిన్న పాత్రలలో రాణించిన ప్రతిభాశాలి. పాత తరానికి ప్రతీకగా నిలిచిన మేటి నటి షావుకారు జానకి. షావుకారు జానకిగా ప్రసిద్ధిచెందిన శంకరమంచి జానకి (1931 డిసెంబరు 12) అలనాటి రంగస్థల, సినీ కథానాయిక. తెలుగు, తమిళ భాషల్లో 370 కి పైగా సినిమాల్లో నటించింది. ఇందులో సుమారు 200కు పైగా ఆమె కథానాయికగా నటించిన సినిమాలే. జానకి రేడియో నాటికల ద్వారా తన నట జీవితం ప్రారంభించింది. తెలుగు, తమిళ భాషల్లో ఎన్. టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎం. జి. ఆర్, శివాజీ గణేశన్ మొదలైన నటుల సరసన కథానాయికగా నటించి ప్రేక్షకులను మెప్పించింది. జానకి చెల్లెలు కృష్ణకుమారి కూడా పేరెన్నిక గన్న సినీ నటి కావడం విశేషం. జానకి 1931 సంవత్సరం డిసెంబరు 12న రాజమండ్రిలో జానకి జన్మించింది. అక్కడే పెరిగింది. తండ్రి టి. వెంకోజీరావు పేపర్ పరిశ్రమలో నిపుణుడు. ఆయన ఇంగ్లండులో మూడేళ్ళ పాటు పేపర్ మ్యాను ఫాక్చరింగ్ అండ్ కెమికల్ ఇంజనీరింగ్ చదివి వచ్చాడు. తల్లి పేరు శచీదేవి. ఆమె అస్సాం గౌహతిలో మెట్రిక్యులేషన్ వరకు చదివింది. అరిజోనా విశ్వవిద్యాయంలో గౌరవ డాక్టరేట్ పొందింది. 15 ఏళ్ళకే శంకరమంచి శ్రీనివాసరావుతో పెళ్ళయింది. జానకి తన 18 సంవత్సరాల వయసులో, వివాహం తరువాత, 1949 లో షావుమారు చిత్రంతో అడుగు పెట్టింది. అనేక రంగస్థల నాటకాలలో కూడా నటించింది. తన 11 వయేటనే రేడియోలో ఒక తెలుగు కార్యక్రమంలో పాల్గొంది. ఆమె మొట్టమొదటి చిత్రం "షావుకారు". ఆ చిత్రం పేరే ఈమె ఇంటి పేరై పోయింది. ఆమె 385 తెలుగు, తమిళ, కన్నడ చిత్రాలలోను, 3 హిందీ సినిమాలలోను, 1 మళయాళం సినిమాలోను నటించింది. జాతీయ ఫిల్మ్ అవార్డులకు, తెలుగు సినిమా అవార్డులకు కమిటీలో జ్యూరీ సభ్యురాలిగా పనిచేసింది. ఆమె సత్యసాయిబాబా భక్తురాలు. విజయా ప్రొడక్షన్స్ వారి షావుకారు



(1950) ఆమె మొదటి సినిమా కాగా, 1949లో రక్షరేఖ అనే సినిమాలో చంద్రికగా నటించింది. తరువాత ఆమె షావుకారు జానకిగా ప్రసిద్ధురాలయ్యింది. అప్పటి అందరు ప్రముఖ నాయకుల సరసన నటించింది. అనేక పురస్కారాలు పొందింది. తెలుగులో ఆమె సినిమాలలో షావుకారు, డాక్టర్ చక్రవర్తి, మంచి మనసులు, రోజులు మారాయి, అక్కా చెల్లెలు తదితర ప్రసిద్ధమైన చిత్రాలు పేరు తెచ్చి పెట్టాయి. బాబు బంగారం (2016), సౌఖ్యం (2015), హే రామ్ (2000), శబ్దవేది (2000), దేవి (1999), శుభాకాంక్షలు (1998), మేడమ్ (1993), గీతాంజలి (1989), స్వరకల్పన (1989), మురళీ కృష్ణుడు (1988), సంసారం ఒక చదరంగం (1987), కృష్ణ గారడీ (1986), గోపాలరావు గారి అమ్మాయి (1980), తాయారమ్మ బంగారయ్య (1979) రంగూన్ రౌడీ (1979), సమాజానికి సవాల్ (1979), రామరాజ్యంలో రక్తపాతం (1976), అక్కా చెల్లెలు (1970), భామా విజయం (1967), మంచి కుటుంబం (1965), డాక్టర్ చక్రవర్తి (1964), సవతి కొడుకు (1963),
పెంపుడు కూతురు (1963), పెంచిన ప్రేమ (1963), మంచి మనసులు (1962), బాటసారి (1961), శ్రీ వెంకటేశ్వర మహత్యం (1960) .... (ఎరుకల సానిగా),
రేచుక్క పగటిచుక్క (1959),
ముందడుగు (1958), ఆలుమగలు (1957), భాగ్యరేఖ (1957), భలేబావ (1957), పాండురంగ మహాత్మ్యం (1957), చరణదాసి (1956), ఏది నిజం (1956), జయం మనదే (1956), నాగుల చవితి (1956), కన్యాశుల్కం (1955) .... (బుచ్చమ్మ),
రోజులు మారాయి (1955), వద్దంటే డబ్బు (1954), కన్యా దానం (1954), పిచ్చి పుల్లయ్య (1953), షావుకారు (1950), రక్షరేఖ (1949) తదితర చిత్రాలలో వైవిధ్య భరిత పాత్రలు జానకి నటనా ప్రతిభను అద్దం పడతాయి. ఫిల్మ్‌ఫేర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు – సౌత్ (1984), కలైమమణి తమిళనాడు ప్రభుత్వం, తమిళనాడు రాష్ట్ర చలన చిత్ర గౌరవ పురస్కారం – 1990 లో ఎంజిఆర్ అవార్డు, సిమా జీవితకాల సాధన అవార్డు 2012, ఉత్తమ నటిగా తమిళనాడు రాష్ట్ర చలనచిత్ర పురస్కారం , 1969 ఇరు కొడుగల్‌కు, ఉత్తమ సహాయ నటిగా నంది అవార్డు , 2007 అమూల్యం కోసం, సిమా – జీవితకాల సాధన (2013), రాజ్యోత్సవ పురస్కారం ద్వారా కర్ణాటక ప్రభుత్వం (2015), స్త్రీరత్నా అవార్డులు (2019) ఇలా ఎన్నో అవార్డులను పొందింది. జానకి 71 సంవత్సరాల కెరీర్లో అనేక రకాల పాత్రలకు జీవం పోసిన ప్రజ్ఞాశాలి. 1950లో తన మొదటి చిత్రం షావుకారు చిత్రంలో ఎన్.టి.రామారావుతో ప్రారంభించి, అక్కినేని నాగేశ్వరరావు, కొంగర జగ్గయ్య, ఎం.జి. రామ చంద్రన్, శివాజీ గణేషన్, ప్రేమ్ నజీర్ , వికె రామస్వామి, సుందర్ రాజన్, నగేష్ , శ్రీకాంత్, రవిచంద్రన్, రాజ్ కుమార్ , కమల్ హాసన్ , రజనీకాంత్, మమ్ముట్టి తదితర నటులతో నటించింది. భారత దేశంలో హిందీలో దేవ్ ఆనంద్, ప్రాన్, అశోక్ కుమార్, తెలుగు చిత్ర పరిశ్రమలో అక్కినేని నాగేశ్వర రావు లతో పాటు నటనా రంగంలో సుదీర్ఘ కాలం కొనసాగిన నటిగా గుర్తింపు పొందింది.

# భూగోళాన్ని చుట్టేసిన గాలి కాలుష్య మబ్బులు



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచాన్ని కలుషిత గాలి చుట్టేసింది. విశ్వ మానవాళి ఊపిరితిత్తులు మసిబారుతున్నాయి. ప్రపంచమే ఊపిరి బిగబట్టి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతోంది. ముఖ్యంగా పట్టణాల్లో గాలి విషతుల్యం అవుతున్నది. ఏ దేశం చూసినా ఏ మున్నది గర్వ కారణం, సమస్త దేశాలు గాలి కాలుష్య నరక కూపం. నగరవాసుల జీవితం గాల్లో దీపమైంది. బయట పని చేస్తేనే రెండు పూటల ముద్ద దొరుకుతుందని, బయటకు వెళితే మరణం దరిచేరే ప్రమాదపు అంచున బతుకుతున్నామని నగరవాసులు వాపోతున్నారు. గాలి కాలుష్య కూపంలో జీవిస్తున్న నగరవాసులకు అనారోగ్యాలు, అకాల మరణాలు సర్వసాధారణం అయ్యాయి. పిఎమ్2.5 కాలుష్యానికి గురైన పట్టణవాసులకు గుండె జబ్బులు, అస్తమా, క్యాన్సర్, స్ట్రోక్, ఊపిరితిత్తుల సమస్యలతో పాటు పిల్లల్లో మానసిక అనారోగ్యాలు కలుగుతున్నాయి. ప్రపంచ అత్యంత కాలుషిత దేశాలు:

ప్రపంచంలోనే అత్యంత కాలుష్య దేశంగా బంగ్లాదేశ్ (సగటు పిఎమ్2.5 గాఢత 79.9 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్) నిలుస్తున్నది. తరువాత స్థానాల్లో పాకిస్తాన్(సగటు పిఎం2.5 విలువ 73.7), ఇండియా(54.4), తజకిస్థాన్(49.0), బుర్కినా ఫాసో(46.6), ఇరాక్(43.8), యూఏఈ (43.0), నేపాల్(42.4) లాంటి దేశాలు కాలుషిత ప్రాంతాలుగా పేరు తెచ్చుకుంటున్నాయి. అత్యంత కలుషిత ప్రాంతాలుగా పేరొందిన దేశాలు సత్వరమే కాలుష్య కట్టడి చర్యలు తీసుకోవాలని, లేని యెడల ప్రజల జీవితకాలం తగ్గుతుందని, ప్రజారోగ్యం మంటగలుస్తుణదవి నిపుణులు సూచిస్తున్నారు. ప్రపంచ అత్యంత కాలుషిత నగరాలు: 29 నవంబర్ 2024 వివాహ ప్రకారం అత్యంత కాలుషిత నగరాల జాబితాలో లాహోర్(పాకిస్థాన్), ఢిల్లీ(భారత్), ఢాకా(బంగ్లాదేశ్), హనోయ్(వియత్నామ్), కోల్‌కతా(భారత్), కాట్మండూ(నేపాల్), దుబాయ్(యుఏఈ), జకార్తా(ఇండోనేషియా), సరజెవో(బోస్నియా), కరాచీ(పాకిస్థాన్) పట్టణాలు చోటు దక్కించుకున్నాయి. ప్రపంచ అత్యల్ప కలుషిత పట్టణాలు: ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్ వివరాల ప్రకారం నవంబర్ 21, 2024న ప్రపంచంతో అత్యంత కాలుషిత నగరాల జాబితాలో బ్రసెల్(బ్రెజిల్), రోమ్(ఇటలీ), స్కోప్జే(నార్థ్ మెసిడోనియా), వాంకోవర్(కెనడా), లైయాన్(ఫ్రాన్స్), కీవ్(ఉక్రెయిన్), మిన్నిపోలీస్(యుఎస్ఏ), సిడ్నీ(ఆస్ట్రేలియా), చికాగో(యుఎస్ఏ), టొరాంటో(కెనడా)లు చోటు దక్కించుకున్నాయి. అత్యంత కాలుషిత భారత నగరాలు:

సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం నవంబర్ తివరి వారంలో అత్యంత కాలుష్య నగరంగా దేశ రాజధాని న్యూఢిల్లీ కీర్తి గడిస్తున్నది. దాని తర్వాత స్థానాల్లో హాజీపూర్, చర్ఖీ ధద్రీ, హిస్సార్, సింగ్రౌలీ, భివానీ, రోహతక్ పట్టణాలులు నిలిచాయి. ఢిల్లీలో ప్రతి ఏట దాదాపు 12 శాతం మరణాలకు కారణం గాలి కాలుష్యాన్ని తేలింది. భారత్‌లో అత్యల్ప కాలుషిత నగరాలు: సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం 26 నవంబర్ 2024న అత్యంత శుద్ధ గాలిని అందించే నగరాల జాబితాలో మదికెరీ(కర్నాటక), ఐజ్వాల్(మిజోరామ్), విజయపురి (కర్నాటక), కన్నూర్(కేరళ), షిల్లాంగ్(మేఘాలయా), చమరజనగర్(కర్నాటక), బాల్కోట్(కర్నాటక), కలబురగీ(కర్నాటక), నాగావ్(అస్సాం), కోలార్(కర్నాటక) నగరాలు తొలి 10 స్థానాలు దక్కించుకున్నాయి. అత్యంత కాలుషిత తెలంగాణ/ఏపీ పట్టణాలు: తెలంగాణలోని అత్యంత కలుషిత నగరాల జాబితాలో హైదరాబాదు, సంగారెడ్డి, గడ్డి అన్నారం, కుతుబుల్లాపూర్, ఉప్పల్ కలన్, శేరిలింగంపల్లి చోటు దక్కించుకున్నాయి. ఏపీలో అత్యంత కలుషిత నగరాల జాబితాలో విశాఖపట్నం, అక్కరంపల్లి, యనమలకుదురు, తిరుపతి, విజయవాడ, చిత్తూరు చోటు దక్కించుకున్నాయి. తెలంగాణలో అత్యల్ప కలుషిత నగరాల్లో సిద్దిపేట, గుండ్లపోచమ్‌పల్లి, నిజామాబాదులు ప్రముఖంగా గుర్తించబడినవి. అత్యల్ప కలుషిత ఏపి నగరాల జాబితాలో అనంతపూర్, విజయవాడ, అమరావతి, వెములూరు, యనెలకుదురు, అక్కెనపల్లి, తిరుపతి, చిత్తూరు, చిన్నచౌక్, విశాఖపట్నం జాబితాలో ఉన్నాయి.

## విధ్యా భారతీ పాఠశాల (శిశు మందిర్) అధ్వర్యంలో జరిగిన గీతా జయంతి వేడుకలు



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ డిసెంబర్12(వుదయం ప్రతినిధి): విధ్యా భారతీ పాఠశాల (శిశు మందిర్) ఆధ్వర్యంలో జరిగిన గీతా జయంతి వేడుకల్లో పాల్గొని భగవద్గీత పోటీల్లో విజయం సాధించిన 12మంది విద్యార్థులకు అయోధ్య బలరాముని చిత్రపటాలను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ సంగారెడ్డి జిల్లా సహ సంయోజక్ మనోజ్, ప్రఖండా ప్రాముఖ్ శిరీష్, సహ ప్రాముఖ్ సూరజ్, బండ్లగుడ ప్రాముఖ్ రాకేష్, సురక్షా ప్రాముఖ్ సునీల్, శాప్తయుక్ ప్రాముఖ్ విజయ్, బలోపాసన్ సాయి, గోరాక్ష సాయి తేజ, విద్యార్థి విభాగ్ అక్షయ్, గోపి, బజరంగ్ దళ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శార



వరంగల్ వెస్ట్ , డిసెంబర్ 12(వుదయం విలేకరి): వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి గురువారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు.

ఈ తనిఖీలో నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నాగులగుంపులో సెమీ క్రిస్మస్ వేడుకలు





అశ్వరావుపేట డిసెంబర్12(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేటమండలంలోని మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని నాగులగుంపులో గల సియోను ప్రార్థనామందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని ప్రార్థనా మందిరాన్ని రంగులతో సుందరంగా అలంకరించారు. ముందస్తుగా నిర్వహించిన సెమీ క్రిస్ మస్ వేడుకల్లో పండువారిగూడెం, నాగులగుంపు, దిబ్బగూడెం, రామన్నగూడెం, అల్లిగూడెం గ్రామాలకు చెందిన సంఘస్థులు పాల్గొన్నారు. మందిరంలో కొవ్వొత్తుల వెలుగులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ సీయోను కుమార్ అశ్వారావుపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కాక చంద్రం జాన్సన్ నెహ్రూ దేవదాసు ప్రకాష్ రావు భాస్కర రావు సుధాకర్ ఎల్ రాజు దిలీప్ కే సీయోను కుమార్ మరియు సంఘ సభ్యులు కిషోర్ ప్రభుదాసు జైపాల్ పేతురు తదితరులు పాల్గొన్నారు

## మంచిర్యాల రైల్వే స్టేషన్ వద్ద వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ హాల్టింగ్ చేయాలి

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలసినా ఎంపీ గడ్డం వంశీకృష్ణ



చెన్నూరు డిసెంబర్12(వుదయం ప్రతినిధి): పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గురువారం ఢిల్లీలో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలసి, అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ లో భాగంగా మంచిర్యాల, రామగుండం, పెద్దపల్లి రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధుల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, మంచిర్యాల రైల్వే స్టేషన్ వద్ద వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ హాల్టింగ్ అందుబాటులోకి తేవాలంటూ ప్రత్యేక అభ్యర్థన చేశారు.రైల్వే మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధుల కేటాయింపు మరియు హాల్టింగ్ సమస్యపై సానుకూల నిర్ణయం తీసుకునేందుకు హామీ ఇచ్చారు. ఈ అభ్యర్థనలు అమలు కావడం ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ప్రాంత ప్రయాణికుల కోసం మెరుగైన సేవలు అందుబాటులోకి రావడంతోపాటు, స్థానిక అభివృద్ధికి తోడ్పాటు అందుతుంది అని ఎంపీ వంశీ తెలియచేయడం జరిగింది

## బేకరీ మాస్టర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు

### సీఐ చేతుల మీదుగా ఐడి కార్డుల పంపిణీ



వరంగల్, డిసెంబర్ 12(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ నగరంలోని బేకరీ మాస్టర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసుకోన్నారు. యూనియన్ రిజిస్ట్రేషన్ చేసుకొని కార్మికులకు వ్యక్తిగత గుర్తింపు కార్డులను ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ మురళీధర్ రావు సహాయ సహకారంతో నూతన యూనియన్ను ఏర్పాటు చేసుకోవడంలో వారు అందించిన సహాయానికి యూనియన్ తరపున అధ్యక్షులైన తాజుద్దీన్ కృతజ్ఞతలు చెప్పారు. ఐడీ కార్డు లే కాకుండా ప్రతీ కార్మికుడికి లేబర్ కార్డు కల్పిస్తానని చెప్పి కొండా మురళీధర్ రావు హామీ ఇవ్వడం జరిగింది. నిరుపేదలమైన మాకు ఇంత శ్రద్ధతో యూనియన్ ఏర్పాటు చేసి లేబర్ కార్డులు ఇచ్చిన కొండా దంపతులకు జీవితాంతం రుణపడి ఉంటామని బేకర్స్ మాస్టర్స్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నేటి ఐడి కార్డు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ఇంటిదగ్గర సిఐ షుగర్, స్థానిక కార్పొరేటర్ ఫురా?న్ విచ్చేశారు. ఈ యూనియన్ ఏర్పాటులో ముందు నుంచి మాకు సహాయ సహకారాలు అందించి మాకు అండగా నిలబడ్డ మా విశిష్ట అతిథి మమ్మద్ అయూబ్ పాల్గొని ఐడి కార్డులు ఇచ్చుకుంటూ వారికి మున్ముందు అండగా ఉంటామని తెలిపినారు. యూనియన్ సభ్యులు అందరూ కలిసి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి లబ్ధిని పొందే విధంగా మీకు సహాయ సహకారాలు అందిస్తామని మహమ్మద్ ఆయుబ్ తెలిపారు ఈ కార్యక్రమానికి అన్ని విధాల సహకరించిన నిరుపేదల పక్షపాతి అయిన కొండా దంపతులకు అయూబ్ సభ వేదికపై నుండి శుభాకాంక్షలు తెలిపినారు కార్యక్రమంలో 150 మంది లేబర్లు పదిమంది ముఖ్య నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం ఎల్బీనగర్ నుండి కాస్మో ఫంక్షన్ హాల్లో జరిగినది

## ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

### – హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ డిసెంబర్ 12(వుదయం జిల్లా ప్రతినిధి) : ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి సందేహాలు నివృత్తి చేసేందుకు, ఫిర్యాదుల స్వీకరణకు సంబంధించిన వివరాల కోసం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1800425115 ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ అన్ని పని దినాలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందన్నారు. ఈ నెల 16వ తేదీ నుండి ఈ టోల్ ఫ్రీ నెంబర్ పంకచేస్తుందన్నారు. ఇందుకుగాను 2బి హెచ్ కె జిల్లా నోడల్ అధికారులుగా శ్రీనివాసులు, 2బి హెచ్ కె మేనేజర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ ఇంజనీర్ రమాదేవి సందేహాలను నివృత్తి చేస్తారని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్,

### క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, లబ్ధిదారుని ఫోటోను యాప్లో అప్లోడ్ చేసిన జిల్లా కలెక్టర్ , నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



కొల్లాపూర్ డిసెంబర్ 12 (వుద యం ప్రతినిధి ) ఇండియా అమ్మాయి ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ గురువారం పరిశీలించారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం,పెద్ద కార్పాముల గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తూ, ప్రజా పాలనల్లో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు సమర్పించిన మాధవి ఇంటిదగ్గర స్వతహాగా లబ్ధిదారుల సమాచారాన్ని జిల్లా కలెక్టర్ ఫోటోను దింపి యాప్లో అప్లోడ్ చేశారు. అనంతరం అలివేల ఇంటిదగ్గర ఇందిరమ్మ ఇంటికి సంబంధించిన సమాచారాన్ని పంచాయతీ కార్యదర్శి అప్లోడ్ చేశారు.

పెద్దకొత్తపల్లి మండలం,పెద్ద కార్పాముల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు.కలెక్టర్ వెంట పెద్దకొత్తపల్లి ఎంపీడీవో నాగేంద్రం, తాసిల్దార్ జె కే మోహన్, డిప్యూటీ తాహసిల్దార్ రమేష్, అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రైస్ మిల్లులను తరలించండి.

### పట్టణ నడిబొడ్డున ఉండి,ప్రజల ఆరోగ్యాలు, ప్రాణాలకు హాని చేస్తున్నందున మిల్లులను తరలించి ప్రజలను కాపాడండి

వనపర్తి జిల్లా1 డిసెంబర్12(వుదయం ప్రతినిధి): జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే గారికి విన్నపం అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా.నాలుగవ వార్డ్ లోకనాథ్ రెడ్డి మిల్లు, 22వ వార్డు ఫరీద్ మిల్లు, 28వ వార్డు సత్యనారాయణ మిల్ , 30 వార్డ్ నాగేందర్ మిల్లు, 31 వ వార్డు ప్రతాప్ రెడ్డి మిల్లు, ఊరి నడిబొడ్డిన ఉన్నాయి. వీటిపై చాలా రోజులుగా ప్రజలు పలు విధాలుగా ఫిర్యాదు చేస్తూ, మిల్లులను తొలగించాలని ప్రజావాణి ద్వారా, ఐక్యవేదిక ద్వారా విన్నపాలు చేస్తున్నా చర్యలు తీసుకోవడంలేదనీ, ఈరోజు ప్రజలు మళ్లీ ఐక్యవేదికను ఆశ్రయించిన వెంటనే పలు మిల్లులను పరిశీలించిన ఐక్యవేదిక నాయకులు, ప్రతి మిల్లు దగ్గర రోడ్డుపై వెళ్తున్న పాదచారుల, వాహనదారుల కళ్ళల్లో దుమ్ము పడుతూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే ఈ మిల్లుల ను ఊరి బయటకు పంపించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు కార్యక్రమం చేయడం జరిగింది. లేనియెడల దీనికి సంబంధించిన అధికారులపై వనపర్తికి వస్తున్న ముఖ్యమంత్రి గారికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు. ఊరి నడిబొడ్డులో ఉండి ప్రతినిత్యం దుమ్ము వెలువరించే ఈ మిల్లులు ప్రజల ఆరోగ్యాన్ని చెడగొడుతున్నాయని అలాగే ఈ మిల్లుల ద్వారా వచ్చే దుమ్ము దూళి ప్రజల ఇళ్లలోకి, ఇంటి పైకి పడి ప్రతిరోజు గృహినులకు ఇబ్బంది కలిగిస్తుందని ఈ సమస్య తీవ్రతను గుర్తించి స్థానిక ఎమ్మెల్యే గారు జిల్లా కలెక్టర్ గారు వెంటనే చర్యలు తీసుకోవాలనీ ప్రజలు అఖిలపక్ష ఐక్యవేదిక ద్వారా హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు,, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బి.ఎస్.పి టౌన్ ప్రెసిడెంట్ గంధం భరత్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శరత్ చంద్ర, మరియు 4, 22, 28, 30 ,31 వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### ఆర్జెడి పి సత్యనారాయణ



దమ్మపేట డిసెంబర్12(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేటమండలం లో ఆర్జేడి పి సత్యనారాయణ రెడ్డి పలు పాఠశాలను సందర్శించారు అదేవిధంగా గతంలో మండల విద్యాశాఖ అధికారిగా పనిచేసిన వనమా వెంకటేశ్వరరావు వచ్చిన ఆరోపణల పై విచారణ నిమిత్తం పిర్యాదు చేసిన పలు ఉపాధ్యాయులను మండల కేంద్రానికిపలిచి విచారణ చెయ్యడం జరిగింది.తదుపరి దమ్మపేట,ఉన్నత పాఠశాలలను సందర్శించి పదవ తరగతి విద్యార్థుల ప్రగతిని పరిశీలన చేయ్యడం జరిగింది అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి పదవ తరగతి విద్యార్థులు లకు విద్యాబోధన కు సంబందించి పలుసూచనలు చెయ్యడం జరిగింది. అదేవిధంగా ప్రకాష్ నగర్ కాలనీ పాధమిక పాఠశాల ను సందర్శించి విద్యార్థుల ప్రతిభ ను పరిశీలించడం జరిగింది వెనకబడిన విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అని ఆయన సూచించారు అదేవిధంగా మద్యాహ్న బోజనం ను పరిశీలించి క్రమంతప్పకుండా మెను ప్రకారం ఉండేలా చూడాలని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో సిసి మాధవరావు, మండలవిద్యాశాఖ అధికారిణి కీసరి లక్ష్మి , పాల్గోన్నారు.

## యువజన సమస్యల పరిష్కారానికి కృషి

### అల్ ఇండియా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొప్పు సుమన్ జై భీమ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానం



లక్షెట్టిపేట డిసెంబర్ 12 :( వుదయం ప్రతినిధి ):-మండలంలోని యువజనుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని అల్ ఇండియా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొప్పు సుమన్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో అల్ ఇండియా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికయిన సందర్బంగా ఆయనను జై భీమ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.. మంచిర్యాల ఎమ్మెల్యే పీఎస్ఆర్ తో సహా తనను ఎన్నుకొన్నందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు. నన్ను నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందెల సురేష్, జై భీమ్ సైనిక్ దల్ మండల ఆద్యక్షులు అలుగునూరి నరేష్, జై భీమ్ యుత్ వెల్ఫేర్ సొసైటీ ఆద్యక్షులు కోడి సుధాకర్, ప్రదాన కార్యదర్శి కోడి అజయ్, బొల్లం వంశీ, గుమ్మడి దినకర్, కోడి అశోక్, సూర జానీ, తీగల రాకేశ్, కోడి విలాస్, కోడి శ్రవణ్, జంగిలి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరాహార దీక్ష

నారాయణఖేడ్, డిసెంబర్12(వుదయం ప్రతినిధి): సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్షా బంధ ఉద్యోగులు సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. వీరి దీక్షకు పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడు దత్తు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ హామీలు అమలు చేసే వరకు సమ్మె కొనసాగుతుందని చెప్పారు.

# గోపాల్పేట మండలం లోఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**–ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.**



వనపర్తి డిసెంబర్12(వుదయం ప్రతినిధి): మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలోఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. గురువారం వనపర్తి జిల్లా గోపాలపేట మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. అనంతరం హనుమాన్ల గడ్డ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తూ, ప్రజా పాలనల్లో ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న మాధవి ఇంటి దగ్గర స్వతహాగా లబ్ధిదారుల సమాచారాన్ని జిల్లా కలెక్టర్ ఫోటోను దింపి యాప్లో అప్లోడ్ చేశారు. అనంతరం దరఖాస్తుదారురాలు అలివేల ఇంటిదగ్గర ఇందిరమ్మ ఇంటికి సంబంధించిన సమాచారాన్ని పంచాయతీ కార్యదర్శి అప్లోడ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు. సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలనుసేకరించారు.ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ఆయన పలు సూచనలు చేశారు. కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. సొంత స్థలం కలిగి ఉన్నారా! ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని కలెక్టర్ అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న, మంగ దొడ్డి నాగశేషి యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్, జిల్లా ఆర్ టి ఐ చైర్మన్ కొంకి రమేష్, యూత్ అధ్యక్షుడు ఎండి బాలపీరు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేతపల్లి వెంకటయ్య పార్థసారథి ధన్వాడ నాగరాజు,కొంకలికృష్ణయ్య,ఉప్పరియాదగిరి,కొంకలి వెంకటేష్, బైండ్ల భాస్కర్, శ్రీశైలం, సామెల్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## రాజీతో సమస్యను పరిష్కరించుకోండి.. ఎస్సై సైదులు:



తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 12, (వుదయం ప్రతినిధి): క్షణికావేశంలో చేసిన తప్పులకు కక్షిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్నదని శాలిగౌరారం ఎస్ఐ డి సైదులు అన్నారు.జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14 న(శనివారం) భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ఫండ్ , వైవాహిక , ఆస్తి తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులను అన్ని కోర్టు ప్రాంగణాలలో ఇరువర్గాల కక్షిదారుల అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అనుకోని పరిస్థితులలో చిన్నచిన్న గొడవలు జరగడం సహజమని, వాటిని పరిష్కరించడంలో పంతాలకు పోకుండా రాజీమార్గం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడం రాజమార్గమని అన్నారు.రాజీ పడడం ద్వారా కక్షిదారుల ఇరువురికి సమయం ,డబ్బు ఆదా అవుతాయని, ఈ కార్యక్రమాన్ని కక్షిదారులు వినియోగించాలని ఎస్సై తెలిపారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్.



ఖానాపురం డిసెంబర్ 12 వుదయం ప్రతినిధి.మండలంలోని మంగళవారిపేట, రాగంపేట గ్రామాలలో మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ పంటలను పరిశీలించారు. రైతులను ఉద్దేశించి ఏవో మాట్లాడుతూ రైతుల మొక్కజొన్న పంటలలో కత్తెర పురుగు పంటలకు ఆశించిందని రైతులకు తెలుపుతూ, కత్తెర పురుగు నివారణకు రైతులు పంట తొలిదశలో రసాయనిక పురుగు మందులు వాడకుండా మిత్రపురుగులను రక్షిస్తే అవి కత్తెర పురుగు పిల్లపురుగులను ఆహారంగా తిని పంటను కాపాడుతాయని రైతులకు తెలుపుతూ, ఇసుక తొమ్మిది పాళ్ళు, ఒక పాలు సున్నం కలిపిన మిశ్రమాన్ని సుడుల్లో వేస్తే పురుగు చర్మం చినిగి మరణిస్తాయని తెలుపుతూ,రసాయనిక పురుగు మందులైన క్లోరోపైర్ఫిస్ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా స్పైనోసాడ్ లేదా లాండా సైహాలోత్రిన్ ఒక ఎకరాకు సరిపడే 200 లీటర్ల నీటిలో కలిపి మొక్కజొన్న పంటపై స్ప్రే చేసుకోవాలని రైతులకు ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా పోరాడితేనే విజయం సాధిస్తాం..డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్




తుంగతుర్తి నియోజకవర్గం, డిసెంబర్ 12, (వుదయం ప్రతినిధి): దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీలందరూ ఐక్యంగా పోరాడితేనే విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో విజయం సాధిస్తామని ఓబీసీ డాక్టర్స్ ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో ఈనెల 11వ తేదీన ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో "తొలి ఓబీసీ జాతీయ సదస్సు" జరిగింది.ఈ సదస్సులో 29 రాష్ట్రాల ఓబిసి మేధావులు పాల్గొన్నారు.దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో కులగనన చేయాలని వివిధ రాష్ట్రాల ఓబీసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ చిరంజీవులు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉన్న ఓబిసి వర్గాలకు సామాజిక న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు.అనంతరం ఓబిసి డాక్టర్స్ ఫోరం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ "ఆలేటి శ్రీనివాస్ గౌడ్"మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీలందరూ ఏకతాటిపై వచ్చి తమ సమస్యలపై కేంద్రాన్ని నిలదీయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ ,కుల సర్వే చేసిన విధంగా కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలలో ఈ విధానాన్ని పాటించాలని డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేస్తున్న పార్టీలను రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని, ఓబీసీలు ఐక్యంగా పోరాడితేనే జనాభాపరంగా రిజర్వేషన్లు దక్కించుకుంటామని, అందుకోసం ఓబీసీలందరూ ఏకమై తమ అస్తిత్వాన్ని కాపాడుకోవాలని ఢిల్లీ వేదికగా పిలుపునిచ్చారు.

# ఐరన్ డోర్లను పట్టుకున్న సింగరేణి ఎస్ అండ్ పిసి



బెల్లంపల్లి, డిసెంబరు12 (వుదయం ప్రతినిధి)తాండూర్ మండలం మాదారం లోని సింగరేణి క్వార్టర్ ఐరన్ డోర్లను తొలగించి స్క్రాబ్ కు తరలిస్తుండగా సింగరేణి ఎస్ అండ్ పిసి సిబ్బంది గురువారం పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. జమేధార్ దశరతం పటేల్ ఆధ్వర్యంలో సిబ్బంది మాదారం లో తనిఖీ చేశారు. ఆటో లో ఐరన్ డోర్ ను తరలిస్తుండగా గ్రామ శివారులో పట్టుకున్నారు. దాని విలువ సుమారు 10 వేలు ఉంటుందని అధికారులు తెలిపారు. పట్టుకున్న సామాగ్రి, ఆటో ను గోలేటి 1 ఇంక్లైన్ కు తరలించారు. ఈ తనిఖీల్లో తపాన్ మండేల్, గొర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి 8 నిమిషాలకు ఒక మహిళ క్యాన్సర్ తో మృతి

## డా.హిప్నో పద్మా కమలాకర్, జి.కృష్ణవేణీ




హైదరాబాద్, డిసెంబర్12వుదయం (ప్రతినిధి): ప్రతి 8 నిమిషాలకు ఒక మహిళ సర్వైకల్ క్యాన్సర్ కారణంగా ప్రాణాలు కోల్పోతుందనినవభారత, వనితా భారత్ లయన్స్ క్లబ్స్ అధ్యక్షులు డా.హిప్నో పద్మా కమలాకర్, జి.కృష్ణవేణీ ఆవేదన వ్యక్తంచేశారు."మహిళల ఆరోగ్యం సురక్షితమైతే సమాజం బలంగా ఉంటుంది" అన్న దృక్పథంతో నవభారత లయన్స్ క్లబ్, వనితా భారత్ లయన్స్ క్లబ్, క్యాపిటల్ క్లబ్ ఆధ్వర్యంలో అంబర్పేట్లో సయోధ్య షెల్టర్ హోమ్లో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమం సయోధ్య వ్యవస్థాపకురాలు మృదుల,కోఆర్డినేటర్స్ స్వప్న, వరలక్ష్మి, భారతి, పార్వతి,సుమాలు,డి.రమాదేవి, ప్రశాంత్ పర్యవేక్షణలో జరిగింది. ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ పై అవగాహనతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. మహిళల్లో క్యాన్సర్ వేగంగా విస్తరిస్తూ ఆరోగ్య సమస్యగా మారుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ వ్యాధి శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా, మానసిక స్థితి మీద కూడా తీవ్రమైన ప్రభావం చూపిస్తుందన్నారు. క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన ఒత్తిడి, భయం, ఆర్థిక భారాలు మహిళల మానసిక ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీస్తున్నాయన్నారు. భారతదేశంలో ప్రతి 4 నిమిషాలకు ఒక మహిళకు బ్రెస్ట్ క్యాన్సర్ గుర్తించబడుతోందన్నారు.సగటున రోజుకు సుమారు 1200–1300 కొత్త కేసులు దేశవ్యాప్తంగా నమోదవుతున్నాయన్నారు. గ్లోబల్గా, ప్రపంచ వ్యాప్తంగా గంటకు సుమారు 900–1000 కొత్త కేసులు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు.ఆహారపు అలవాట్లు, జీవనశైలివ్యాయామం లేకపోవడం, అధిక ఒత్తిడి, పొగ తాగడం, ఆల్కహాల్ సేవించడం వల్ల క్యాన్సర్ వస్తుందని తెలిపారు. రోగికి చికిత్స సమయంలో మానసిక అండదండలు అందించాలన్నారు. రోగి పోరాడే ఆత్మబలాన్ని పెంచాలని తెలిపారు.

లి వనితా భారత్ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు జి.కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలు రెగ్యులర్ స్క్రీనింగ్కు దూరంగా ఉండటం వల్ల క్యాన్సర్ కేసులు ఎక్కువ అవుతున్నాయి న్నారు. వైద్య అవగాహన, రెగ్యులర్ స్క్రీనింగ్, జీవనశైలిలో మార్పులపై ఇంకా ఎక్కువ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే హెల్త్ క్యాంపులు,క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ లను స్లం ఏరియాలో ఎక్కువగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ రోజు 80 మంది మహిళలు వచ్చి టెస్టులు చేయించుకొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. చక్కటి సేవ అందించిన డాక్టర్స్ దేవి రాణి, ముషారఫ్, నర్సులను ఘనంగా సన్మానించారు.

# చందేపల్లి పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేసిన బొప్పిడి సువర్ణ మల్లారెడ్డి



%యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : డిసెంబర్ వుదయం ప్రతినిధి : మోటకొండూర్ మండలం చందేపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వంత నిధులతో యూనిఫామ్ ( 50 డ్రెస్ లను ) లను కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గణపతి ఆలయ ధర్మకర్త బొప్పిడి సువర్ణ మల్లారెడ్డి విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు యూనిఫామ్ లను అందజేయడం చాలా సంతోషంగా ఉందని, పాఠశాలకు ఎలాంటి అవసరాలు ఉన్న తన వంతు సాయం అందజేస్తానని అన్నారు.

విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మన చందేపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఏం విజయ, జి మనీశ్రీ మరియు ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ బోట్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా ఐజేయూ ఉపాధ్యక్షులుగా శైలేందర్ రెడ్డి నియామకం

**హర్షం వ్యక్తం చేసిన ఎండపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు**



ఎండపల్లి,డిసెంబర్ 12(వుదయం విలేఖరి): కరీంనగర్ జిల్లా టియూడబ్ల్యూజే (ఐజేయూ) ఉపాధ్యక్షులుగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామానికి చెందిన ఏలేటి శైలేందర్ రెడ్డి ని యూనియన్ ఎన్నికలలో గెలుపొందారు. ఈ సందర్భంగా తోటి పాత్రికేయులు ఎండపల్లి మండల వాసులు శైలేందర్ రెడ్డి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాత్రికేయ రంగంలో విశేష కృషిచేసి ప్రస్తుతం కరీంనగర్ జిల్లా సాక్షి ఫోటోగ్రాఫర్ గా శైలేందర్ రెడ్డి సేవలు అందిస్తున్నారు. శైలేందర్ రెడ్డి నియమకం పట్ల ఎండపల్లి మండలం ఐజేయూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లాల కుమార్ ఆధ్వర్యంలో పాత్రికేయులు బొడ్డు రాజేశం, బాలసాని శ్రవణ్ కుమార్, నాగ సముద్రాల శ్రీనివాస్, బెత్తపు లక్ష్మీరాజం, చిలుక సతీష్, గుండ గంగయ్య, ఉప్పు రమేష్ లు శుభాకాంక్షలు తెలిపారు.

# సాఫ్ట్వేర్ ఉద్యోగాల పేరిట జంట ఘరానా మోసం

**నిరుద్యోగుల వద్ద నుంచి లక్షల్లో వసూళ్లు**

**సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించిన బాధితులు**





భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి)సాఫ్ట్వేర్ సంస్థల్లో బ్యాక్డోర్ ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగుల దగ్గర నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి, మోసగించిన ఘటనపై చుంచుపల్లి సైబర్ క్రైమ్ పీఎస్లో బాధితులు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం బాబు క్యాంప్ ఏరియా కు చెందిన, ఆదూరి .తులసి, భర్త ఆదూరి.పుల్లయ్య అలియాస్ (మణిరాజ్ ) వీరిద్దరు కలిసి ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ దగ్గరలో ఒక ఫ్లాట్ అద్దెకు తీసుకొని ఒక ఫేక్ సాఫ్ట్వేర్ ఆఫీస్ సెటప్ ను పెట్టి భార్యాభర్తలు ఇద్దరు కలిసి ఆఫీసును నడుపుతున్నారని అంతేకాకుండా వారు పెట్టిన ఫేక్ ఆఫీస్ కేబీ హెచ్ పి లో ఉన్న ఎవరో తెలియని ఒక ఇంట్లో ఆఫీస్ ఉందన్నట్లుగా ఆ అడ్రస్ పెట్టి రిజిస్ట్రేషన్ చేయించుకొని వివిధ జిల్లాల నుంచి నిరుద్యోగులకు వలవేసి ఒక్కొక్కరి దగ్గర నుంచి 1,50,000 నుంచి 2 లక్షల 50 వేల వరకు నగదును వసూలు చేశారు. సుమారుగా 30 మంది నిరుద్యోగుల వద్ద నుంచి తీసుకున్నట్లు బాధితులు చెప్పుకుంటున్నారు. రెండు నెలలపాటు 15 వేల జీతం వేస్తూ మూడవ నెల కాగానే అక్కడ ఉన్న ఆఫీసును వదిలేసి ఫోన్ స్విచ్ ఆఫ్ పెట్టుకొని వెళ్లిపోయారని బాధితులు అన్నారు. అంతేకాకుండా అక్కడ అద్దెకు తీసుకున్న ప్లాటుకు కూడా లక్ష 20 వేల రూపాయల అద్దె ఇవ్వకుండా వెళ్లిపోయారని బాధితులు అంటున్నారు. ఆ తర్వాత బాధితులు మణిరాజ్ అలియాస్ పుల్లయ్యకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో కొన్ని రోజుల తర్వాత మళ్లీ ఫోన్ చేయగా వాళ్లకు రెస్పాండ్ అయి వారితో నవంబర్ 24 వ తేదీన అందరికీ డబ్బులు తిరిగి మొత్తం ఇచ్చేస్తా అని చెప్పగా బాధితులు నవంబర్ 24వ తేదీన తిరిగి అతనికి కాల్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ లో పెట్టుకోవడంతో అతని భార్య తులసి ఫోన్ కు కూడా ప్రయత్నించగా ఆ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ లో ఉండటం బాధితులందరూ మా డబ్బులు పోయినట్లేనా అనే భయం లో ఉండగా వారికున్న సర్కిల్ తో అతని యొక్క అడ్రస్ కొత్తగూడెంలో ఉన్నాడన్న సమాచారం తెలుసుకొని ఆ పరిధిలో ఉన్న చుంచుపల్లి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో 17 మంది బాధితులు ఫిర్యాదు చేశారు. కొత్తగూడెంలో ఉన్న వారి ఇంటి దగ్గరికి వెళ్ళగా డబ్బులు ఎప్పుడు ఇస్తే అప్పుడే తీసుకోవాలి మా దగ్గర ఇప్పుడు లేవు మీరు ఏం చేసుకుంటారు చేసుకోండి నేనేం చేయాలో కూడా నాకు తెలుసు అని వారితో దురుసుగా ప్రవర్తిస్తూ తిరిగి బాధితులపై హరాస్మెంట్ కేసులు పెడతామని బెదిరిస్తున్నారని బాధితులు చెప్పుకుంటున్నారు.

## నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ లను సన్మానించిన ఎమ్మెల్యే



నకిరేకల్ నియోజకవర్గం డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా నకిరేకల్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియామకమైన గుత్తా మంజుల–మాధవ్ రెడ్డిని, చిట్యాల మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన నర్రా వినోద– మోహన్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. అదేవిధంగా డైరెక్టర్ లను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23వ తేదీన అనఘా వ్రత మహోత్సవం

సంగారెడ్డి, డిసెంబర్12(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి మండలం ఫసల్ వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యా పీఠంలో ఈ నెల 23వ తేదీన 2, 400 మహిళలతో అనఘ దత్త వ్రత మహోత్సవం నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు.

ఫసల్ వాది లోని ఆశ్రమంలో సభ్యుల సమావేశం గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యయం 8. 30 గంటలకు ప్రారంభం అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో గీతా పారాయణం.



నర్సంపేట డిసెంబర్12(వుదయం ప్రతినిధి): గీతా జయంతి పురస్కరించుకొని వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణం సత్యసాయి సేవా మందిర్లో వికాస తరంగిణి సభ్యులు గీతా పారాయణం అన్ని అధ్యాయముల పారాయణం నిర్వహించినారు.ఈ పారాయణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సత్యసాయి మందిర్లో ఉన్న శ్రీకృష్ణుని విగ్రహానికి తులసీమాల పూలమాలలు సమర్పించి భగవద్గీత పారాయణం అత్యంత వైభవంగా నిర్వహించినారు. వికాస్ తరంగిణి బాధ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

# జర్నలిస్టులపై దాడిని ఖండిస్తూ నిరసన ఊరుకొండ పోలీస్ స్టేషన్లో వినతి




ఊర్కొండ న్యూస్ 12 (వుదయం ప్రతినిధి): జర్నలిస్టుపై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబును కఠినంగా శిక్షించాలంటూ ఉరుకొండ మండలంలో నిరసన గళం విప్పిన జర్నలిస్టులు. జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని. జర్నలిస్టులకు రక్షణ కల్పించాలంటూ నినాదాలు. విధి నిర్వహణలో వార్త కవర్ చేయడానికి వెళ్లిన మీడియా మిత్రులపై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తూ ఊర్కొండ జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. ఊరుకొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉర్కొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వింకోజికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఊర్కొండ మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వుదయం రిపోర్టర్ అమీర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబు పై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాస్తవాలు జనాలకు చూపించడానికి తాపత్రం పడుతున్న జర్నలిస్టులపై వ్యక్తిగత దాడి చేయడం అనేది ఎంతవరకు సమంజసంఅని ప్రశ్నించారు. మరొకసారి ఇలాంటి ఘటన పునరావృత్తం కాకుండా జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు. అనంతరం ఊర్కొండ మండల పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉరుకొండ మండల రిపోర్టర్లు. ఊరుకొండ మండల మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వుదయం రిపోర్టర్ అమీర్. ఉరుకొండ మండల ప్రెస్ క్లబ్ మాజీ ఉపాధ్యక్షుడు మనం రిపోర్టర్ ఎండీ యూసుఫ్. ఉర్కొండ ప్రెస్ క్లబ్ సభ్యులు జన గొంతుక రిపోర్టర్ %జ%3 జంగయ్య. నిజం పేపర్ రిపోర్టర్ ఎండి ఇబ్రహీం . నేటి విశ్వం రిపోర్టర్ జాంగిర్ పాషా .

# కరాటే పోటీల్లో సెయింట్ థామస్ (ఆటిట్యూడ్) విద్యార్థుల ఉత్తమ ప్రదర్శన..

## -విద్యార్థులను అభినందించిన స్కూల్ కరస్పాండెంట్ పి. కార్తిక్ రావు:



ఎల్కతుర్తి డిసెంబర్ 12(వుదయం ప్రతి నిది): ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలో ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సెయింట్ థామస్ (ఆటిట్యూడ్ ) స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన చేశారు.. హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీలో జరిగిన ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ లో జే.దీపాన్విత వి. శివాని డి. మనీష్ డి.అక్షయ్. ఛాంపియన్ షిప్ గా నిలిచారు విద్యార్థులకు సెయింట్ థామస్ (ఆటిట్యూడ్ ) హై స్కూల్ కరస్పాండెంట్ పి.కార్తీక్ రావు పాఠశాల విద్యార్థులకు అభినందన తెలియజేశారు కరాటే పోటీలలో ఛాంపియన్ షిప్ లో విజేతలుగా నిలిచినటువంటి స్కూల్ విద్యార్థులను ఉద్దేశించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు స్కూల్లో చదువుతోపాటు సెల్ఫ్ డిఫెన్స్ ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో తోడ్పడుతుందని విద్యార్థులకు కరస్పాండెంట్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.కార్తీక్ రావు కరాటే మాస్టర్ కవ్వంపల్లి శ్రీనివాస్ పి ఈటి కర్రెతిరుపతి లను అభినందించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి.

## - కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష



వరంగల్ వెస్ట్ , డిసెంబర్ 12(వుదయం విలేకరి): తూర్పు కోట మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తూందని 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అన్నారు. ఈ సందర్భంగా తూర్పు కోట కొత్తగడ్డ ఏరియాలోని కాకతీయ మహిళా సమాఖ్య జనరల్ బాడీ సమావేశం ఆర్పీ బేర కవిత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రూప్ లీడర్లను ఉదేశించి ముఖ్య అతిధులుగా పాల్గొన్న కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ మహిళా సంఘాల స్వయం ఉపాధి చేసుకొని స్వతంత్రంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రూపు వారీగా, వ్యక్తి గతంగా రుణాలు అందిస్తు రాష్ట్రములో కోటి మంది మహిళలను కోటీశ్వార్లను చేసే ప్రయత్నం చెస్తుందని. తప్పకుండ ఋణం తీసుకున్న వారు సక్రమంగా చెల్లించి ప్రభుత్వం ఇచ్చే రాయితులను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ బ్యాంకు మ్యానేజర్ ప్రవీణ్ కుమార్, %ఎశీ% ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్ కిరణ్, అంగన్వాడీ రాజమణి, లతో పాటు కాకతీయ సమాఖ్య సభ్యులు అందరు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 ( వుదయం ): జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మరియు ఎర్దడి గ్రామంలో పాటు మెట్ పెల్లి మండల వెంపేట్, గ్రామంలో పలు వార్డు లో ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేవట్టాలని సూచిం చారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుం బాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని తెలిపారు. జిల్లాలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజ పాలన దరఖాస్తు ఆధారంగా నిరుపేదను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తావని తెలిపారు. ఎర్దాడి గ్రామంలో సర్వే చేసిన సరళిని పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ల్యాండ్ డాక్యుమెండను ప్లాటును స్వయంగా పరిశీలించి.కలెక్టరు దగ్గర ఉండి వివరాలను నమోదు చేయించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట, హౌసింగ్ ఇఇ, రాజేశ్వర్, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో రాణించాలి..



క్రీడాకారులకు ప్రోత్సహించేందుకే సిఎం కప్ పోటీలు నకిరేకల్ నియోజకవర్గం, డిసెంబర్ 12(వుదయం ప్రతినిధి ): క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సిఎం కప్ క్రీడాపోటిలను ప్రభుత్వం నిర్వహిస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం నాడు నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి పోటీలను ఆయన ప్రారంభించి, అనంతరం క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు ఆడాలని దానివల్ల శారీరకంగా మానసికంగా ఉల్లాసం కలుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత – శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి మేకల నాగయ్య, అధికారులు, స్థానిక కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుని తల్లి వర్ధంతికి హాజరైె మాజీ ఎంపీపీ వేములపల్లి.



ఖానాపురం డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి ): మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నద్దునూరి కోటయ్య తల్లి ప్రథమ వర్ధంతికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి పోతురాజు కర్ణాకర్, నాయకులు పులిగిల్ల యాదగిరి, కర్రే రమేష్, చీర లింగయ్య, జినుకాల అశోక్, నూకల వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏం ఎల్ సి ఎన్నికలలో ఓటరు లిస్టులో అనర్హులను తొలగించాలి

## - పి ఆర్ టి యు ఎస్ జిల్లా శాఖ



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12( వుదయం ): కరీంనగర్ నియోజికవర్గ ఉపాధ్యాలు ఏం ఎల్ సి ఎన్నికలలో ఓటరు లిస్టులో అనర్హులను తొలగించాలని జగిత్యాలకి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్డీవో కి పి ఆర్ టి యు ఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా అర్హులైన ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు చేసుకొని యున్నారు. కానీ ఇందులో అర్హత లేకున్నా కొంతమంది ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులు ఫామ్–19 సమర్పించి ఉన్నారు. అర్హత లేని ప్రైవేట్ ఉపాధ్యాయుల ఫామ్ - 19 లను క్షుణ్ణంగాపరిశీలించి వారిని ఓటరు లిస్టులో నమోదు చేయకుండా చూడాలని కోరారు.

# బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు:



తుంగతుర్తి/శాలిగౌరారం, డిసెంబర్ 12, (వుదయం ప్రతినిధి):తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ గొదల సురేష్ రెడ్డి తోపాటు నిమ్మల సురేష్, చీమల శంకర్, ఈర్ల శివ, రాజు, చుంచు ముత్యాలు, కాందారి సతీష్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనతో విసుగు చెంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన దానికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వ పాలన కొనసాగుతున్నదని పార్టీలో చేరిన సభ్యులు అన్నారు. నూతనంగా పార్టీలోకి చేరిన కాంగ్రెస్ నాయకులకు బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించిన గాదరి కిషోర్ కుమార్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కట్ట వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు కల్లూరి నాగరాజు గౌడ్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నవచేతన సంచార పుస్తకాలయం ప్రారంభించిన డిఎస్పీ

## - పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుంది

## - జగిత్యాల డిఎస్పీ రఘుచందర్,



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 ( వుదయం ): పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొంతుందని జగిత్యాల డిఎస్పీ రఘుచంధర్ అన్నాను. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషన్ వద్ద నవచేతన విజ్ఞాన సమితి ప్రజాపక్షం దినపత్రిక వారి సంచార పుస్తకాలయం ప్రదర్శనను నవ చైతన్య విజ్ఞాన సమితి సంస్థ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ప్రజపక్షం ప్రతినిధి, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ సీఐ ఎస్.వేణుగోపాల్ తో కలసి జగిత్యాల డిఎస్పీ గురువారం ప్రారంభోత్సవ0 చేశారు.

ఈ సందర్భంగా డిఎస్పీ రఘుంచందర్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల కొత్త విషయాలు తెలుసుకోవచ్చని చెభుతూ ప్రతి ఒక్కరు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రపంచంలో జరుగుతున్నా, జరిగిన విషయాలు, వ్యక్తిత్వ వికాసం, చైతన్యానికి సంబంధించిన అన్నిటికి మూలాధారం పుస్తకమేనని పేర్కొన్నారు. పుస్తకాలు చదవడం ద్వారా ప్రపంచ విజ్ఞానం తెలుసుకోవచ్చని, పుస్తకాలు ప్రతి మనిషిని ఉత్తమంగా తీర్చిదిద్దుతాయని, ప్రపంచ విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని, మంచి నడవడికని నేర్పుతాయన్నారు. ఈ మధ్యకాలంలో ప్రజలు సెల్ ఫోన్ మోజులో పడి పుస్తకాలు చదవడంలో చాలా వెనుకబడి పోతున్నారని, వాస్తవంగా ఒక సెల్ ఫోన్ లో 30 శాతం సమాచారం మాత్రమే ఉంటుందని, పుస్తకాల ద్వార వంద శాతం సమాచారం తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు. ప్రజలకు, పాఠకులకు వినోదానికి, విజ్ఞానానికి ఎంతగానో ఉపయోగపడే పుస్తకాలు ఎక్కడికో దూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకునే ఇబ్బంది కలగకుండా జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసి మనకు కావాల్సిన పుస్తకాలను పాఠకులకు అందిస్తున్నందుకు నవచేతన విజ్ఞాన సమితి వారిని అభినందిస్తున్నామనీ డిఎస్పీ చెప్పారు. ఈ సందర్భంగా నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయంలో విజ్ఞానం, వినోదం, సైన్స్, సాహిత్యం, బాలల కథలు, నవలలు, గణితం, ఆధ్యాత్మికం, పర్సనాలిటీ, సాంకేతికత, సామాజిక అంశాలకు చెందిన పుస్తకాలు పిల్లలకు, పెద్దలకు ప్రతీ ఒక్కరికీ ఎంతగానో విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు ఇందులో లభిస్తాయనీ రఘుచ0ధర్ వివరించారు. జగిత్యాల ప్రజలు, యువకులు, ఉద్యోగులు, సాహితీవేత్తలు, మేధావులు పుస్తాకలయానికి వెళ్లేందుకు డిసెంబర్ 15 వరకు పట్టణంలో ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని డిఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ ప్రజాపక్షం విలేకరి సంపత్ కుమార్, పాత్రికేయులు సిరిసిల్ల వేణుగోపాల్, పులి నర్సయ్య, బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు వంశి, నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయ ఇంచార్జి సి. హెచ్. గోపాలకృష్ణ, అసిస్టెంట్ జి.ప్రభాకర్, డ్రైవర్ యాదయ్య , పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో లక్షెట్టిపేట విద్యార్థుల ప్రతిభ

## - కరాటేలో లక్షెట్టిపేట విద్యార్థులు మెడల్స్ సాధించడం అభినందనీయం

## - కరాటే గ్రాండ్ మాస్టర్ రాజమల్లు



లక్షెట్టిపేట డిసెంబర్ 12 :( వుదయం ప్రతినిధి):–మారుతున్న సామాజిక పరిస్థితుల్ల వల్ల ఆత్మ రక్షణకే పరమావధిగా మార్షల్ ఆర్ట్స్ ఎంతైనా అవసరమని, కరాటే పోటీల్లో లక్షెట్టిపేట విద్యార్థులు బంగారు, వెండి, కాంశ్య పథకాలు సాధించడం చాలా అభినందనీయమని డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమీ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు పేర్కొన్నారు. గురువారం ఉదయం పట్టణంలోని గురు నానక్ ఫంక్షన్ హాల్లో వివిధ విభాగాల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులను అయన అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. నేటి పరిస్థితుల్లో అమ్మాయిలు ఉద్యోగం లేదా వివిధ పనుల రీత్యా ఒంటరిగా వేరే ఊళ్ళల్లో ఉండి పనిచేయాల్సి వస్తుందని, అందుకే అమ్మాయిలకు పోకిరీల నుండి మార్షల్ ఆర్ట్స్ మాత్రమే రక్షణగా ఉండి, కాపాడుతుందన్నారు. అనంతరం వివిధ భాగాల్లో మెడల్స్ వచ్చిన విద్యార్థులను అయన అభినందించారు. రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో కటాస్ విభాగంలో డి. రాజ్ కుమార్, డి. శివకుమార్, జి. అనిరుద్, డి. రిషిత్ వర్మ, కె. మాన్ విత్, పి. ఆశ్రిత్, ఎండి. అనాస్, జి. మణిదీప్,ఎస్. నిఖిల్, బి. అశ్విత్ లు గోల్డ్ మెడల్స్ సాధించారు. అదే విభాగంలో డి. రిత్విక్ కుమార్ వెండి పథకం సాధించాడు. కాంశ్య పథకాలు సాధించిన వారిలో డి. మేఘన, బి. వరుణ్, ఎ. సిరిలియశ్రీ, ఎ. వినలియశ్రీలు ఉన్నారు. ఫైటింగ్ విభాగంలో డి. రాజ్ కుమార్, వెండి పతకం సాధించాడు. ఎ. హర్షవర్ధన్, జి. అనిరుద్ కాంస్య పథకాలను సాధించారు. వెపన్స్ భాగంలో ఎ. హర్షవర్ధన్ బంగారు పతకం సాధించాడు. పథకాలు సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్ రాజమల్లు అభినందించారు.

# సి.ఎంకప్ 2024 ఆటల పోటీలను ప్రారంభించిన జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వర్ రావు



చెన్నూరు డిసెంబర్ 12( వుదయం ప్రతినిధి): గురువారం రోజున చెన్నూర్ పట్టణం లోని హై స్కూల్, నందు గ్రామపంచాయతీ స్థాయి సి.ఎం. కప్ 2024 ఆటల పోటీలను జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వర్ రావు ప్రారంభించారు క్రీడాకారులకు త్రాగునీరు,చల్లని పానీయాలు మరియు అల్పాహార, భోజన సదుపాయాలు ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్థాయి యొక్క డి. వెంకటేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి, మంచిర్యాల ఎం. మోహన్, ఎం.పి.డి.ఓ ఈ.మల్లికార్జున్, ఎం.ఆర్.ఓ ఎం.డి. అజ్మత్ అలీ, ఎం.పి.ఓ కె.రాధాకృష్ణ మూర్తి, ఎం.ఈ.ఓ అబ్దుల్ హమీద్, హెచ్.ఎం.,హై స్కూల్ ఫణిరాజ్, పి.టి.హై స్కూల్ సుదర్శన్, పి.టి. హై స్కూల్ మైనారిటీ స్కూల్ ప్రిన్సిపాల్ రాములు, విశ్రాంతి పి.టి.గ్రామపంచాయతీ స్థాయి క్రీడాకారులు పిల్లలు యువత పాలొగొన్నారు .

# మృతురాలి కుటుంబానికి కింటా బియ్యం పంపిణీ.



ఖానాపురం డిసెంబర్ 12 ( వుదయం ప్రతినిధి): మండల కేంద్రానికి చెందిన ఆటో యూనియన్ సభ్యుడు బొమ్మెర వెంకటస్వామి తల్లి బొమ్మెర వెంకటమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను గణేష్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కింటా బియ్యమును నూనె డబ్బాను అందజేసినట్లు గణేష్ ఆటో యూనియన్ అధ్యక్షుడు మాయల యాకాంబరం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు రంగు కుమార్, ఉపాధ్యక్షుడు గాలిబ్, కార్యదర్శి దేవులపల్లి నరసింహారావు, సభ్యులు బిక్షపతి, సురేష్, అనిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 12(వుదయం ప్రతినిధి): మహదేవపూర్ మండలంలోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులతో కార్యదర్శులతో గురువారం మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు సమీక్ష సమావేశం నిర్వహించారు ఎంపీడీవో మాట్లాడుతూ మహదేవపూర్ మండలంలో రాబోవు గ్రామపంచాయతీల ఎన్నికల నిర్వహణ కొరకు రూపొందించిన డ్రాఫ్ట్ ముసాయిదా పోలింగ్ కేంద్రలకు సంబంధించే సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు మహాదేవపూర్ మండలంలో 18 గ్రామపంచాయతీలలో మొత్తంగా 25232 ఓటర్లు ఉన్నట్లు, మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ లోని ప్రతివార్డులో ఉన్న ఓటర్లకు వార్డువారిగా ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు మండలంలో 162 పోలింగ్ కేంద్రములను ఎర్పాటు చేసినట్లు, పోలింగ్ కేంద్రాలపై ఏదేని అభ్యంతరములు, సవరణలు ఉన్నచో రేపటిలోగా లిఖితపూర్వకంగా అభ్యంతరాలు సమర్పించాలని కోరారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీధర్, భారత రాష్ట్ర సమితి యూత్ ప్రెసిడెంట్ ఎండి అలీమ్ పాల్గొన్నారు.

## చారకొండ మండల కేంద్రంలో సి ఎం కప్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్....



అచ్చంపేట 2024 డిసెంబర్ 12( వుదయం ప్రతినిధి )నాగర్ కర్నూల్ జిల్లా... విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని, ఉల్లాసాన్ని పొందడానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ అన్నారు. గురువారం చారగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ టోర్నీలో భాగంగా నిర్వహిస్తున్న మండల స్థాయి ఆటల పోటీలకు డిఇఓ ముఖ్యఅతిథిగా హాజరై, క్రీడలను ప్రారంభించారు. సీఎం కప్ టోర్నీలో భాగంగా గ్రామస్థాయిలో గెలిచి మండల స్థాయికి వచ్చిన విద్యార్థులను డిఇఓ, మండల స్థాయి అధికారులు అభినందించారు. క్రీడలను ప్రారంభించడానికి ముందు డిఇఓ విద్యార్థులతో కరచాలనం చేసి పలకరించారు. వాలీబాల్, ఖో ఖో ఆటలను ఆయన కాసేపు తిలకించారు. డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ.... విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని పొందడానికి, ఉల్లాసంగా ఉండడానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని చెప్పారు. సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు వెళ్లాలని సూచించారు. పోటీల్లో గెలుపోటములు సహజమని వాటిని అనుభవంగా తీసుకొని ఇంకా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించాలన్నారు. అంతకుముందు డిఇఓ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. రానున్న పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. రుచికరమైన మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన కూరగాయలతో చేసిన వంటకాలు తయారు చేసే అందించాలని ఆదేశించారు. డీఈఓ వెంట చారకొండ తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ తదితరులు ఉన్నారు.

## గురుకుల బాట కార్యక్రమం యొక్క వివరాలను కెటిఆర్‌కు తెలిపిన బీఆర్ఎస్వి జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటం



అలంపూర్ డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా లోని గురుకుల బాట కార్యక్రమంలో గురుకులాలు, వసతి గృహాలు కేజీబీవీలు, మిడ్ డే మీల్స్ కు సంబంధించిన పరిస్థితుల గురించి కురువ పల్లయ్య కెటిఆర్ కి వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ నడిగడ్డ జిల్లాలో ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థల పైన, విద్యా వ్యవస్థ పైన పోరాటం చేసి మౌలిక వసతులు కల్పించే వరకు ప్రభుత్వ లోపాలను ప్రజలకు చేరేవరకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా రామన్న గురుకుల బాట కార్యక్రమం లో బాగా పనిచేసినందుకు బీఆర్ఎస్వి సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గురుకుల బాట ఇంచార్జి కురువ పల్లయ్య ప్రస్తుతం జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కనీస మౌలిక వసతులు కల్పించలేదు. సరైన అన్నం పెట్టడడం, నాణ్యమైన కూరగాయలతో వంట కూడా వండిపెట్టే పరిస్థితి లేదు. 35 మంది విద్యార్థులకు రెండే బాత్రూం లు ఉన్న పరిస్థితి జిల్లాలో ఉన్నది. జిల్లాలోని ముఖ్యంగా గురుకులాలలో, వసతి గృహాలలో, కేజీబీవీ లలో మంచినీటి సౌకర్యం లేదు. వంటగదులు సరిగా లేవు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. బాత్రూంలో టాప్స్ లేక లెట్రిన్లలో కుండీలు పగిలిపోయి, నల్లాల్లో నీళ్లు రాకపోవడం, వల్ల అపరిశుభ్ర పరిస్థితుల్లో ఘోరంగా ఉన్నాయి. కొన్ని వసతి గృహాలలో చాలామందికి కలిపి రెండు మూడు బాత్రూలే ఉన్నాయి. పరిసరాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లే పరిస్థితి కూడా లేదు. వంట సామాన్లు పాతబడిపోయినాయి, బియ్యం మగ్గిపోయి ఉన్నాయి నిలువ చేసే గదులు సరిగా లేకపోవడం వల్ల అన్ని సరుకులపైన బూజుపట్టే పరిస్థితి ఉంది. దీనివల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం చాలా ఉంది. మౌలిక వసతులు దారుణంగా ఉన్నాయని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామన్నకి తెలిపారు.

## స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



గద్వాల డిసెంబర్ 12(వుదయం ప్రతినిధి): ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ గురువారం సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖిలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్ టోర్నమెంట్



మెదక్, ( 2024 డిసెంబర్ 12 వుదయం ప్రతినిధి : నార్సింగి మండల కేంద్రంలో సీఎం కప్ 2024 క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఈనెల 7, 8 వ తేదీల్లో గ్రామస్థాయిలో గెలుపొందిన విజేతలు ఈనెల 10, 11, 12 వ తేదీల్లో మండల స్థాయిలో నిర్వహించిన క్రీడ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల ఎంపీడీవో ఆనంద్ మాట్లాడుతూ... మూడు రోజుల పాటు మండల కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ 2024 పోటీల్లో గెలుపొందిన వారు జిల్లా కేంద్రంలో నిర్వహించే క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ముధోల్ నూతన ఎస్సైగా కె. సంజీవ్





ముధోల డిసెంబర్12 (వుదయం ప్రతినిధి): ముధోల్ పోలీసుస్టేషన్ లో ఎస్సై కే. సంజీవ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సీఐ గుమ్మాడి మల్లేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. పోలీసు సిబ్బంది ఎస్సైకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన ఎస్సై సాయికిరణ్ నర్సాపూర్ పోలీసుస్టేషన్ కు బదిలీపై వెళ్ళారు. గత కొన్నిరోజులుగా ఇక్కడ ఎస్సై లేకపోవడంతో భద్రత విషయంలో మండల ప్రజలు అసహనం వ్యక్తం చేసిన విషయం తెల్సిందే.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని కలిసిన భూక్యా ప్రవీణ్ నాయక్.



బయ్యారండిసెంబర్ 12.(వుదయం ప్రతినిధి ): బయ్యారం మండలానికి చెందిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ గురువారం శంషాబాద్ విమానాశ్రయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.

## సీఎం సహాయనిధి చెక్ అందజేసిన దేమే యాదగిరి



మెదక్, ( 2024 డిసెంబర్ 12 వుదయం ప్రతినిధి : రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో గురువారం నవీన్ కు 6వ వార్డ్ కౌన్సిలర్ సీఎం సహాయనిధి అందజేశారు. అనారోగ్య సమస్యతో బాధపడుతూ చికిత్స నిమిత్తం వైద్యం ఖర్చులకోసం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కాంగ్రెస్ నేతలు విషయం తెలపగా తక్షణమే స్పందించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ మంజూరు చేశారు. కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నవీన్ కు 46 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేశారు.

# రాజపేటలో భగవద్గీత తో నగర సంకీర్తన.

**- మూడవసారి 18 సంవత్సరాలు "గీతా" ఉత్సవాలు చేనున్నట్లు ప్రకటన.**



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 12 వుదయం ప్రతినిధి బీ శ్రీమద్ భగవద్గీత జయంతి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రమైన రాజపేటలో రెండవసారి 18 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా భగవద్గీత తో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి నగర సంకీర్తన చేశారు. వచ్చే ఏడాది నుంచి మూడో విడత శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆధ్వర్యంలో 18 సంవత్సరాలపాటు గీత జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అంతకుముందు రాజాపేట మండల కేంద్రంలోని మహిమాన్విత సకల దేవతా నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బుధవారం శ్రీమద్ భగవద్గీత జయంతి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు విశేష కార్యక్రమాలు నిర్వహించారు. మొదటిసారి ఉప్పల పెద్ద పోచయ్య 18 సంవత్సరాలు నిర్వహించగా, ఆయన కోరిక మేరకు రెండవసారి 18 సంవత్సరాలపాటు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్రారెడ్డి అంజమ్మ దంపతులు కార్యక్రమాన్ని చేపట్టారు. 18వ, సారి నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. శాస్తి వాచనం, కలశ స్థాపన, దేవతా ఆహ్వానం, శ్రీ స్వామి వారికి పంచామృతాభిషేకాలు, అలంకరణ, గీతా హెూమము పల్లకి సేవ, శ్రీ స్వామివారి నామస్మరణతో ప్రత్యేకంగా భజనలు మంగళహారతులు ఆశీర్వచనం మహనివేదన తీర్థప్రసాద వినియోగం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలి వేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, తీగుళ్ల రామమూర్తి శర్మ పంతులు పూజా కార్యక్రమాలు జరుపగా శ్రీ స్వామివారి నామస్మరణతో ప్రాంతమంతా మార్మోగింది.

శ్రీమద్ భగవద్గీత తో ఊరేగింపు నిర్వహించారు. భవద్గీత చుట్టూ 18 దీపాలతో పూలతో అలంకరించారు. భగవద్గీత సారాంశాన్ని రామన్న పంతులు వివరించారు. ప్రతినిత్యం కనీసం ఐదు భగవద్గీత శ్లోకాలు పఠించాలని ఆయన కోరారు. 18 సంవత్సరాల పాటు భవద్గీత నిర్వహించిన రాపోలు రామచంద్రారెడ్డి అంజమ్మ దంపతులను సత్కరించారు. హెూమంలో పాల్గొన్న బిరుసుదర్శన్, బల్ల దామోదర్ దంపతులకు సత్కారం చేసి కృతజ్ఞతలు చెప్పారు.

వచ్చే ఏడాది నుంచి 18 సంవత్సరాలపాటు ఆలయ పక్షాన మూడవసారి గీతా జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తాజా మాజీ ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్, టిఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం యువజన విభాగం మండల అధ్యక్షులు నంగునూరు రాజేశ్వర్ ముగ్గురు కలిసి వచ్చే ఏడాది మొదటి శ్రీమద్ భగవద్గీత జయంతి ఉత్సవాలను సొంత ఖర్చులతో ఘనంగా నిర్వహించనున్నట్లు హామీ ఇచ్చారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర ఆధ్వర్యంలో ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవ కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి భువనగిరి నుండి శైవ క్షేత్ర వనితశక్తి మహిళా బృందం పాల్గొన్నారు. 18 సంవత్సరాల పాటు గీతా జయంతి ఉత్సవాలు నిర్వహించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని సహకరించిన శ్రీ రామకృష్ణ సాయి మందిరం నిర్వాహకులకు, భక్తులకు రాపోలు రామచంద్రారెడ్డి అంజమ్మ దంపతులు కృతజ్ఞతలు చెప్పారు.

# వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 12(వుదయం ప్రతినిధి): మహాదేవపూర్ పలిమెల మండలాల పరిధిలో గల అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో గురువారం నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు క్షయ వ్యాధి నిర్మూలనకై పరీక్షల కొరకు స్ఫుటింగ్ కలెక్షన్ చేయుట కొరకు ఆధార్ కార్డ్స్ జనరేషన్ చేయుట కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని సబ్ సెంటర్లలోని సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణి మాట్లాడుతూ ప్రతి సబ్ సెంటర్లో గ్రామాల వారీగా 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఎన్ సి డి నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ బ్లడ్ ప్రెషర్ డయాబెటిస్ లాంటి లక్షణాలు ఏమైనా ఉన్నాయా లేవా అని పరీక్షలు నిర్వహించి నమోదు చేసుకోవాలి. అదేవిధంగా వారికి ఆధార్ కర్డు జనరేషన్ చేసి ఇవ్వాలి అని పేర్కొన్నారు గ్రామలలో ఉన్న జనాభా ప్రతిపాదికంగా గర్భవతుల నమోదు పెరగాలి వారిని ఫస్ట్ ట్రైమ్ మినిస్టర్ లోని వారిని గుర్తించి నమోదు చేసుకోవాలని అన్నారు గర్భవతులలో హైరిస్క్ గర్భను గుర్తించాలి తీసుకునే జాగ్రత్తలను వారికి వివరించాలి ప్రతి గర్భిణి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం అయ్యేవిధంగా వారికి అవగాహన కల్పించాలని అన్నారు.పుట్టిన శిశువు నుండి పిల్లవాడి వరకు వయసుకు తగిన నమోదు టీకాలను అందవలసిన సమయంలోనే అందించాలి అని పేర్కొన్నారు రెండు వారాలకు మించి జ్వరము దగ్గు, రాత్రిపూట రావటం చెమటలు పట్టడం బరువు తగ్గడం కల్లెడ తెమడలో రక్తం పడటం బలహీనంగా ఉన్నవారు ఎవరైనా కానీ పాత క్షయ వ్యాధి ఉన్నట్లయితే అదేవిధంగా ధూమపానం మద్యపానం లాంటి అలవాట్లు ఉన్న వాళ్ళందరిని కూడా కూటం ఇవ్వట కొరకు మోటివేషన్ చేసి సోమ గురువారాల్లో పిహెచ్సి అంబటి పల్లకి వచ్చే విధంగా చేయాలని వివరించారు. అదేవిధంగా ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో,డాక్టర్ విజయ్ కుమార్ ఎం ఎల్ హెచ్ పి సోనాజీ హెచ్,లక్ష్మి హెచ్ వి,మాషూక్ అలీ హెచ్ ఎస్ సత్యనారాయణ హెచ్ ఏ,స్వప్న అండ్ మరియు స్టాఫ్ నర్సులు, బ్యుల పద్మాదేవి సుజాత శ్రీలత శైలజ లావణ్య పుష్ప,డాటా ఎంట్రీ ఆపరేటర్ సౌమ్య పాల్గొన్నారు.

# జిల్లాలో అటవీ శాఖ పనితీరు జిల్లాలకు ఆదర్శం



మెదక్, ( 2024 డిసెంబర్ 12 వుదయం ప్రతినిధి : మెదక్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మెదక్ నియోజకవర్గాన్ని అగ్రగామియా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. గురువారం మెదక్ జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు విస్తృతంగా పర్యటించారు. చిన్నశంకరంపేట మండల కేంద్రంలో నూతనంగా వచ్చిన అంబులెన్స్ లను శాసనసభ్యులు ప్రారంభించారు. మెదక్ పట్టణంలోని అవుసులపల్లి లోని జిల్లా అటవీశాఖ అధికారుల క్వార్టర్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆరోగ్య సేవల అందాలన్నారు. చిన్న శంకరంపేటలో అంబులెన్స్ సేవలు ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి రావడం శుభ పరిణామం అని అన్నారు. మెదక్ అవుసులపల్లి 24 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అటవీశాఖ వన సంరక్షణ నివాసగృహం శాసనసభ్యులు ప్రారంభించారు. అటవీ శాఖ పనితీరు ఆదర్శనీయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం జోజి డీఎఫ్ఓ, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్



## బంగారం ముట్టుకుంటే షాకే



బంగారం ధరలు మళ్లీ ఊపందుకున్నాయి. తగ్గినట్లే కనిపించిన పసిడి మళ్లీ జోరందుకొని పరుగులు పెడుతోంది. ఇవాళ గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం. బంగారం ధరలు మళ్లీ ఊపందుకున్నాయి. తగ్గినట్లే కనిపించిన పసిడి మళ్లీ జోరందుకొని పరుగులు పెడుతోంది. ఎవరి అంచనాలకు అందకుండా వడివడిగా దూసుకెళ్తోంది గోల్డ్. మరో ఆభరణం వెండిది కూడా దాదాపుగా ఇదే వరస. ఈ రెండూ మహిళలకు షాక్ ఇస్తున్నాయి. రెండ్రోజుల తేడాలోనే రేట్లు అమాంతం ఊపందుకున్నాయి. ధరల్లో భారీ పెరుగుదల నమోదవుతూ వస్తోంది. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల కారణంగా నగల వ్యాపారులు, స్టాకిస్టుల కొనుగోళ్ల పెరుగుదల వల్ల దేశ రాజధాని న్యూఢిల్లీలో బంగారం ధరలు రూ.80,000 మార్క్‌ను చేరుకున్నాయి. హైదరాబాద్‌లో గురువారం నాడు గోల్డ్ రేట్స్ చూసుకుంటే.. 24 క్యారెట్ల బంగారం తులం రూ.79,480 పలుకుతోంది. అదే 22 క్యారెట్ల పసిడి 10 గ్రాములు రూ.72,860గా ఉంది. గత రెండు, మూడు రోజుల నుంచి బంగారంతో పాటు వెండి ధరలు కూడా పెరుగుతూ పోతున్నాయి. వరుసగా మూడో రోజు రూ.1,450 పెరిగిన వెండి.. ఇవాళ కిలో రూ.96,300కి చేరింది. బంగారం-వెండి ధరల పెరుగుదలకు అమెరికాలో వడ్డీరేట్లు మరింత తగ్గుతాయనే అంచనాలు ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఇంటర్నేషనల్ మార్కెట్‌లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ రేట్ 2,700 డాలర్లకు చేరువైంది. కాగా, పసిడి పరుగుల వెనుక అంతర్జాతీయ స్థాయిలో పలు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, ప్రధాన కరెన్సీలతో డాలర్ మారకం రేటు పుంజుకోవడం కూడా దోహదం చేస్తున్నట్టు ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. బులియన్ మార్కెట్ మళ్లీ జోరందుకుంది. పది గ్రాముల మేలిమి (24 కేరట్స్) పసిడి ధర బుధవారం ఢిల్లీలో రూ.620 పెరిగి రూ.80,400 వద్ద ముగిసింది. కిలో వెండి రూ.1,450 లాభంతో రూ.96,300కు చేరింది. గత నెల రోజుల్లో వెండి ధరలో భారీ పెరుగుదల ఇదే. దేశీయ మార్కెట్‌లో రిటైలర్లు, నగల వ్యాపారుల నుంచి డిమాండ్ పెరగడం ఇందుకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అమెరికాలో వడ్డీరేట్లు మరింత తగ్గుతాయనే అంచనాలూ ఇందుకు తోడయ్యాయి.

## జూబిలెంట్ భార్తియా గ్రూప్ చేతికి

భారత బాట్లింగ్ వ్యాపారం 'హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్'లో (హెచ్‌సీసీబీఎల్) 40 శాతం వాటాను జూబిలెంట్ భార్తియా గ్రూప్‌నకు విక్రయిస్తున్నట్లు అంతర్జాతీయ శీతల పానీయాల దిగ్గజం కోకా-కోలా బుధవారం ప్రకటించింది. డీల్ విలువను మాత్రం వెల్లడించలేదు. అయితే, ఈ ఒప్పందం విలువ రూ.10,000 కోట్ల స్థాయిలో ఉండవచ్చని మార్కెట్ వర్గాల అంచనా. హెచ్‌సీసీబీఎల్ మాతృసంస్థ హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ హెూల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో (హెచ్‌సీసీహెచ్) వ్యూహాత్మక పెట్టుబడి ద్వారా 40 శాతం వాటా కొనుగోలు చేసేందుకు విధిగా కట్టుబడి ఉండే ఒప్పందం కుదుర్చుకున్నట్లు భార్తియా గ్రూప్ తన ప్రకటనలో వెల్లడించింది. ఈ ఏడాది అక్టోబరులో ఏర్పాటు చేసిన జూబిలెంట్ బెవరేజెస్ లిమిటెడ్ సంస్థ ద్వారా ఈ కొనుగోలు జరుపుతున్నట్లు తెలిపింది. భారత మార్కెట్లో హెచ్‌సీసీబీ తన విజయ ప్రస్థానాన్ని కొనసాగించడంతోపాటు తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ఈ పెట్టుబడులు దోహదపడనున్నాయని భార్తియా గ్రూప్ పేర్కొంది. నియంత్రణ మండళ్ల ఆమోదానికి లోబడి ఈ లావాదేవీ పూర్తి కానుంది. పార్లే బిస్లెరీకి చెందిన రమేశ్ చౌహాన్ నుంచి థమ్సప్ సహా పలు బ్రాండ్ల కొనుగోలు ద్వారా కోకా-కోలా కంపెనీ 1993లో భారత మార్కెట్లోకి పునః ప్రవేశించింది. అంతర్జాతీయంగా కీలకేతర ఆస్తులను తగ్గించుకునే వ్యూహంలో భాగంగా కోకా-కోలా భారత బాట్లింగ్ బిజినెసలోనూ వాటా విక్రయించింది. హెచ్‌సీసీబీఎల్ ఏపీ, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా 13 ప్రాంతాల్లో బాట్లింగ్ యూనిట్లను కలిగి ఉంది. కోకో కోలా, స్ప్రైట్, థమ్సప్, లిమ్కా, మాజా, ఫాంటా, మినిట్ మెయిడ్, కిన్లే వాటర్ వంటి ప్రముఖ బ్రాండ్లతో సహా మొత్తం 8 విభాగాల్లో 37 భిన్న ఉత్పత్తులను తయారు చేసి విక్రయిస్తోంది. కోకా-కోలాకు భారత్ ఐదో అతిపెద్ద మార్కెట్. జూబిలెంట్ భార్తియా గ్రూప్‌నకు చెందిన జూబిలెంట్ ఫుడ్‌వర్క్స్ దేశంలోని అతిపెద్ద క్యూఎసఆర్ చైన్ ఆపరేటర్లలో ఒకటి. డామినోస్ పిజ్జా, పాపైస్, డంకిన్, హాంగ్స్ కిచెన్, కెఫే బ్రాండ్ కాఫీ సైతం ఈ గ్రూప్‌నకు చెందినవే. భారత్‌తోపాటు ఇతర దేశాలకూ వ్యాపారాన్ని విస్తరించింది. ఇండియా, టర్కీ, బంగ్లాదేశ్, శ్రీలంక, అజర్‌బైజాన్, జార్జియా మార్కెట్లలో మొత్తం 3,130 స్టోర్లను నిర్వహిస్తోంది.




## మూడు రోజుల నష్టాలకు బ్రేక్



స్టాక్ మార్కెట్‌లో మూడు రోజుల వరుస నష్టాలకు బుధవారం బ్రేక్ పడింది. సెన్సెక్స్ 16.09 పాయింట్ల లాభంతో 81,526.14 వద్ద ముగియగా నిఫ్టీ 31.75 పాయింట్ల లాభంతో 24,641.80 వద్ద ముగిసింది. బీఎసఈలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ బుధవారం ఒక్క రోజే రూ.91,110.2 కోట్లు పెరిగి రూ.460.46 లక్షల కోట్లకు చేరింది. బుధవారం రాత్రి వెలువడే అమెరికా రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాల కోసం భారత మార్కెట్ ఆసక్తితో ఎదురు చూస్తోందని జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ రీసెర్చి విభాగం హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. ఐపీఓల సబ్‌స్క్రిప్షన్ అదుర్స్ : బుధవారం ప్రారంభమైన మూడు ఐపీఓలకు మదుపరుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. వన్ మొబిక్విక్ సిస్టమ్స్ ఐపీఓ అయితే ఇష్యూ ప్రారంభమైన తొలి రోజు తొలి గంటలోనే పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయింది.

రిటైల్ పోర్షన్ ఏడు రెట్లు, నాన్-ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల పోర్షన్ 1.5 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యాయి. విశాల్ మెగా మార్ట్ ఇష్యూ తొలి రోజు ముగిసే సమయానికి 51 శాతం సబ్‌స్క్రిప్షన్ సాధించింది. రిటైల్ ఇన్వెస్టర్ల విభాగంలో 53 శాతం సబ్‌స్క్రిప్షన్ నమోదయింది. సాయి లైఫ్ సైన్సెస్ ఇష్యూ కూడా తొలి రోజు ముగిసే సమయానికి 84 శాతం సబ్‌స్క్రిప్షన్ సాధించింది. రిటైల్ ఇన్వెస్టర్ల విభాగంలో 18 శాతం సబ్‌స్క్రిప్షన్ వచ్చింది.

## ఆ కార్లపై భారీ తగ్గింపులు




కాలగమనంలో నడుస్తున్న ఈ ఏడాది చివరి దశకు వచ్చేసింది. మరో 20 రోజుల్లో నూతన సంవత్సరం రానుంది. కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికేందుకు ప్రజలు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో పలు కార్ల కంపెనీలు ఇయర్ ఎండ్ ఆఫర్లు ప్రకటించాయి. తమ ఉత్పత్తులపై భారీ తగ్గింపులను అందిస్తున్నాయి. ప్రముఖ కార్ల తయారీ సంస్థ మహీంద్రా కూడా ఈ వరసలో చేరింది. పలు రకాల ఆఫర్లు, డిస్కౌంట్లతో కస్టమర్లను ఆకట్టుకుంటోంది. కార్ల కంపెనీలు ప్రకటించిన ఆఫర్లతో మార్కెట్ లో సందడి నెలకొంది. కొత్త కార్లు కొనుగోలు చేయాలనుకునే వారికి ఇదే మంచి అవకాశమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. కొత్త కారుతో కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలకాలనుకునే వారికి డిసెంబర్ చాలా అవకాశాలు కల్పిస్తోంది. మహీంద్రా కంపెనీ కార్లకు మన దేశంతో విపరీతమైన ఆదరణ లభిస్తోంది. మార్కెట్ లో ఈ బ్రాండ్ కు ప్రముఖ స్థానం ఉంది. బ్రాండ్ ఆఫ్ స్టాక్ క్లియరెన్స్ లో భాగంగా మహీంద్రా కంపెనీ ఇయర్ ఎండ్ ఆఫర్ ప్రకటించింది. దీని ద్వారా తన మోడళ్లను భారీ తగ్గింపు ధరలకు విక్రయిస్తోంది. ఎక్స్ యూవీ3ఎక్స్‌ఓ, థార్ రోక్స్ మినహా మిగిలిన అన్ని మోడళ్లకు ఈ ఆఫర్ వర్తింపజేసింది. ఇయర్ ఎండ్ ఆఫర్ లో ఉన్న ప్రముఖ మోడళ్లు ఇవే. మహీంద్రా బోలెరో నియోపై రూ.1.20 లక్షల తగ్గింపు లభిస్తుంది. దీని ఎక్స్ షోరూమ్ ధర రూ.11.35 లక్షల నుంచి 17.60 లక్షల వరకూ ఉంది. ఇయర్ ఎండ్ ఆఫర్ లో భాగంగా రూ.70 వేల నగదు తగ్గింపు, రూ.30 వేల యాక్సెసరీలు, రూ.20 వేల ఎక్స్ఛేంజ్ బోనస్ అందిస్తున్నారు. డిసెంబర్ లో ఈ కారును కొనుగోలు చేయడం వల్ల దాదాపు రూ.1.20 లక్షలు ఆదా చేసుకోవచ్చు. మహీంద్రా కంపెనీ ఎలక్ట్రిక్ కార్ల విభాగంలో తన తొలి కారు ఎక్స్ యూవీ 400ను ఘనంగా విడుదల చేసింది. రెండు రకాల వేరియంట్లలో ఈ కారును అందుబాటులోకి తీసుకువచ్చింది. సింగిల్ చార్జింగ్ తో సుమారు 450 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. ఈ కారుపై కూడా ఇయర్ ఎండ్ ఆఫర్ అందుబాటులో ఉంది. దాదాపు రూ.3 లక్షల తగ్గింపు పొందవచ్చు.

## లాన్ మస్క్ సరికొత్త రికార్డు..
### రాకెట్‌లా దూసుకుపోతున్న సంపద..!

ఎలాన్ మస్క్ రికార్డు సృష్టించాడు. 400 బిలియన్ డాలర్ల మొత్తం సంపదను కలిగి ఉన్న ప్రపంచంలోనే మొదటి వ్యక్తిగా ఎలోన్ మస్క్ నిలిచాడు. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం, SpaceX అంతర్గత వ్యాపార విక్రయాలతో ఎలాన్ మస్క్ నికర విలువలో 50 బిలియన్ డాలర్లు పెరిగాయి. దీంతో మస్క్ మొత్తం నికర విలువ 439 బిలియన్ డాలర్లకు పెరిగింది. డొనాల్డ్ ట్రంప్ విజయం తర్వాత, ఎలోన్ మస్క్ నికర విలువలో 175 బిలియన్ డాలర్లు పెరిగాయి. మరోవైపు టెస్లా షేర్లు కూడా మంచి పెరుగుదలను నమోదు చేశాయి. డిసెంబర్ 4 నుండి టెస్లా షేర్లు 72 శాతం కంటే ఎక్కువ పెరిగాయి. SpaceXకు పెట్టుబడిదారులు, కంపెనీ ఉద్యోగులు $1.25 బిలియన్ల విలువైన షేర్లను కొనుగోలు చేసేందుకు అంగీకరించినట్లు బ్లూమ్‌బెర్గ్ వెల్లడించింది.. ఈ డీల్ తర్వాత




SpaceX విలువ 350 బిలియన్ డాలర్లుగా మారింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ స్టార్టప్‌గా అవతరించింది. ఈ ఒప్పందంతో ఎలాన్ మస్క్ నికర విలువలో 50 బిలియన్ డాలర్లు పెరిగాయి.దీంతో మస్క్ మొత్తం నికర విలువ 439.2 బిలియన్ డాలర్లకు పెరిగింది. అయితే అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిచిన తర్వాత ఎలాన్ మస్క్ సంపద పెరుగుదల మరింత పెరిగింది. నవంబర్ 5న ఎలోన్ మస్క్ నికర విలువ 264 బిలియన్ డాలర్లు ఉండగా, ఇప్పుడు అతని నికర విలువ 439 బిలియన్ డాలర్లు దాటింది. అంటే ఎలోన్ మస్క్ సంపద అతి తక్కువ సమయంలో 175 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రస్తుత సంవత్సరంలో 200 బిలియన్ డాలర్లకు పైగా పెరుగుదల కనిపించింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం జూలై 1, 2023న, ఎలోన్ మస్క్ నికర విలువ $126 బిలియన్లు ఉండగా, సుమారు ఒకటిన్నర సంవత్సరాలలో 3.48 రెట్లు అంటే 248 శాతం పెరుగుదల కనిపించింది. మరోవైపు టెస్లా షేర్లలో మంచి పెరుగుదల ఉంది. బుధవారం ట్రేడింగ్ సెషన్‌లో, టెస్లా షేర్లు 4.50 శాతానికి పైగా పెరిగాయి. గరిష్ట స్థాయి $ 420.40కి చేరుకుంది. టెస్లా షేర్లు నవంబర్ 4 నుండి మంచి పెరుగుదలను చూస్తున్నాయి. నవంబర్ 4న కంపెనీ షేర్ల విలువ 242.84 డాలర్లు ఉంది. ఇందులో ఇప్పటి వరకు 73 శాతానికి పైగా పెరుగుదల కనిపించింది. ఇప్పుడు ఎలోన్ మస్క్ ఏడాది ముగిసేలోపు $500 బిలియన్లపై దృష్టి పెట్టాడు. అక్కడికి చేరుకోవడానికి ఎలోన్ మస్క్‌కి 15 రోజుల కంటే ఎక్కువ సమయం ఉంది. $500 బిలియన్లు చేరుకోవడానికి ఎలోన్ మస్క్‌కి కేవలం 60 బిలియన్ డాలర్లు మాత్రమే అవసరం. అంటే 500 బిలియన్ డాలర్ల మార్కును చేరుకోవాలంటే, ఎలోన్ మస్క్ సంపద ప్రతిరోజూ 3.50 బిలియన్ డాలర్లకు పైగా పెరగాలి. నవంబర్ 5 నుండి ప్రతిరోజూ ఎలోన్ మస్క్ సంపదలో 4.73 బిలియన్ డాలర్ల పెరుగుదల ఉంది. కావున మస్క్ సులభంగా 500 బిలియన్ డాలర్లకు చేరుకుంటారు.




p5

### బాధ్యతలు చేపట్టిన ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ పదవీకాలం మంగళవారం (డిసెంబర్ 10)తో ముగిసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రాను నియమించారు. అయితే శక్తికాంతదాస్ పదవీ కాలం పొడిగిస్తారని భావించినప్పటికి అలాంటి ప్రకటన ఏమి రాలేదు. కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఉర్జిత్ పటేల్ రాజీనామా తర్వాత సెంట్రల్ బ్యాంక్ బాధ్యతలను శక్తికాంతదాస్ చేపట్టారు. 2018లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌గా శక్తికాంత దాస్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన హయాంలో అనేక ముఖ్యమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకున్నారు. అయితే ఆయన పదవీకాలాన్ని పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అటువంటి పరిస్థితిలో సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. ఆర్థిక సేవల రంగంలో అతని అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. సంజయ్ మల్హోత్రా ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ కింద రాజస్థాన్ కేడర్ నుండి తన సేవను ప్రారంభించారు. సంజయ్ మల్హోత్రాకు ఆర్థిక సేవల రంగంలో అపారమైన అనుభవం ఉంది. అతను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖలో ఆర్థిక సేవల విభాగం కార్యదర్శిగా ముఖ్యమైన బాధ్యతలను నిర్వహించారు. ఇది కాకుండా, అతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో పను ఆర్థిక విషయాలలో లోతైన అనుభవం కూడా ఉంది.

# జాతీయం - అంతర్జాతీయం

## రాజ్యసభ ఛైర్మన్‌ది పక్షపాత ధోరణి




న్యూఢిల్లీ : రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్కర్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఇండియా బ్లాక్ పార్టీలు విమర్శించాయి. నిబంధనలకు విరుద్ధంగా ఆయన రాజకీయాలు నడుపుతున్నారని ధ్వజమెత్తాయి. అందుకే జగదీప్ ధన్కర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టామని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. బుధవారం నాడిక్కడ కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రాజ్యసభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. ధన్కర్ ప్రభుత్వ అధికార ప్రతినిధిగా పని చేస్తున్నారని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిలా వ్యవహరిస్తున్నారని, అనుభవజ్ఞులైన ప్రతిపక్ష నేతలను సభలో మాట్లాడకుండా తరచూ అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఆయన ప్రతిపక్షం పట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. సభను నియమ నిబంధనలతో కాకుండా రాజకీయాలతో నడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. "ఉపరాష్ట్రపతి పదవి రాజ్యాంగ బద్ధంగా రెండోది. ఇప్పటి వరకు ఆ పదవి నుంచి తొలగించే తీర్మానం ఎన్నడూ రాలేదు. ఎందుకంటే గతంలో అధికారంలో ఉన్న వారందరూ ఎప్పుడూ రాజకీయంగా లేరు. కానీ నేడు పార్లమెంటులో రాజకీయాలు జరుగుతున్నాయని చెప్పవలసి వచ్చింది. అధికార పార్టీ సభ్యులు మాట్లాడినప్పుడు జోక్యం చేసుకోరు. అదే ప్రతిపక్ష సభ్యులు మాట్లాడితే వెంటనే జోక్యం చేసుకుంటారు. స్వాతంత్ర్యం వచ్చిన 75వ సంవత్సరంలో పక్షపాతంతో కూడిన వైఖరి వల్ల అవిశ్వాస తీర్మానం తీసుకురావాల్సి వచ్చింది. ఛైర్మెన్ కొన్నిసార్లు ప్రభుత్వాన్ని పొగిడేవారు. మరి కొన్నిసార్లు తనను తాను ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన వ్యక్తినని పేర్కొనేవారు. నేతలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసేవారు" అని ఖర్గే అన్నారు. "సభా నాయకుడు మాట్లాడినప్పుడు ఎంత అవకాశం ఇస్తారో, ప్రతిపక్షనేతగా తాను మాట్లాడినప్పుడు కూడా అంతే అవకాశం ఇవ్వాలి. అదే రూల్ చెబుతోంది. కానీ ఛైర్మెన్ అలా చేయరు. అతని ప్రవర్తన దేశ గౌరవాన్ని దెబ్బతీసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో ఆయన అలాంటి పరిస్థితిని తెచ్చిపెట్టారు. అందుకే అవిశ్వాసం తీర్మానం తీసుకురావాల్సి వచ్చింది. రాజ్యాంగం గురించి చాలా ఆలోచించిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే మేము ఈ చర్య తీసుకున్నాం. అదే దేశ ప్రజలకు చెప్పాలనుకుంటున్నాం" అని అన్నారు. "రాజ్యాంగం, రాజ్యాంగ సంప్రదాయానికి బదులు ఆయన తన తదుపరి పదోన్నతి కోసం ప్రభుత్వ ప్రతినిధిగా పనిచేస్తున్నారు. సభకు సంరక్షకుడిగా, ప్రతి సభ్యుని హక్కుల పరిరక్షకుడిగా ఛైర్మెన్ రాజకీయాలకు అతీతంగా ఉండాలి. కానీ ప్రతిపక్ష పార్టీలను బహిరంగంగా విమర్శించే అధికార పక్షానికి అధికార ప్రతినిధిలా ప్రవర్తించే ఉపరాష్ట్రపతిని మన చరిత్రలోనే తొలిసారి చూస్తున్నాం. ఈ నోటీసుతో ముందుకు వెళ్లడం తప్ప మాకు వేరే మార్గం లేకుండా పోయిందని చెప్పడానికి నేను చాలా బాధపడ్డా. గత మూడేండ్లుగా క్లిష్టమైన సమస్యలను లేవనెత్తడానికి సమయం ఇవ్వకుండా, సీనియర్ సభ్యులను సైతం తక్కువ చేసి మాట్లాడారు" అని ఖర్గే అన్నారు.

## దక్షిణ కొరియా మాజీ మంత్రి ఆత్మహత్యాయత్నం



సియోల్ : దక్షిణ కొరియా రక్షణశాఖ మాజీ మంత్రి కిమ్‌యాంగ్ హ్యూన్, పోలీస్‌ల కస్టడీ లోనే ఆత్మహత్యకు ప్రయత్నించారు. కానీ చివరినిమిషాల్లో ఆయన ప్రయత్నాలను అడ్డుకున్నారు. గత రాత్రి బలవన్మరణానికి పాల్పడేందుకు కిమ్ ప్రయత్నించారు. గత ఆదివారం నుంచి ఆయన గృహ నిర్బంధంలో ఉన్నారు. మంగళవారం ఆయనను అధికారికంగా పోలీస్‌లు అరెస్ట్ చేశారు. అరెస్టుకు కొన్ని నిమిషాల ముందు హ్యూన్ ఆత్మహత్యకు ప్రయత్నించారు. తనను అరెస్టు చేయబోతున్నారని తెలియగానే ఆయన ఆత్మహత్యకు ప్రయత్నించారని కొరియా పార్లమెంట్ లో కమిషనర్ జనరల్ ఆఫ్ కొరియా కరెక్షనల్ సర్వీస్ తెలియజేశారు. కొరియా మీడియా సంస్థ షిన్‌యోంగ్ హేలో కథనం ప్రకారం హ్యూన్ డిటెన్షన్ సెంటర్ లోని టాయిలెట్‌కు వెళ్లి అక్కడ తన అండర్‌వేర్‌తో ఉరిపోసుకోడానికి ప్రయత్నించారు. కానీ కరెక్షనల్ అధికారులు ఆయన ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. ప్రస్తుతంఆయనను గార్డింగ్ రూమ్‌లో పెట్టారు. ఇటీవల దక్షిణ కొరియా నుంచి సైనిక పాలన ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆ ప్రతిపాదన చేసింది మంత్రి కిమ్. దక్షిణ కొరియాలో డిసెంబర్ 3న సైనిక పాలన విధిస్తూ ప్రకటన చేశారు. కొరియాలో సైనికపాలన విధించే ప్రయత్నం చేశారన్న ఆరోపణలపై అధ్యక్షుడు యూన్‌సుక్ ఇయోల్ విచారణ ఎదుర్కొంటున్నారు. ఈకేసులో రక్షణ మంత్రి కూడా ప్రధాన నిందితుడిగా ఉన్నారు. అరెస్టుకు ముందు ఆయన తనకు వ్యతిరేకంగా ఉన్న ఆధారాలను నాశనం చేసేందుకు ప్రయత్నించారని తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. హ్యూన్‌ను కఠినంగా శిక్షిస్తామని బుధవారం కొరియా కోర్టు ప్రతినిధి తెలిపారు. సైనిక పాలన విధించే విషయంలో ఆధారాల కోసం అధ్యక్షుడు కార్యాలయం లో పోలీస్‌లు తనిఖీలు చేయడం విశేషం.

## తైవాన్ చుట్టూ చైనా బలగాల మోహరం



బీజింగ్ : తైవాన్ ద్వీపం చుట్టుపక్కల సముద్ర జలాల్లో చైనా దూకుడు పెరిగింది. మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో డ్రాగన్ తన బలగాలను తైవాన్ చుట్టుపక్కల మోహరించింది. దీంతో తైవాన్ జలసంధిలో సైనిక కార్యకలాపాలు పెరిగాయి.

తాజాగా చైనా తన మోహరింపులపై బుధవారం స్పందించింది. తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పింది. వేర్పాటువాద కార్యకలాపాలను ఏమాత్రం సహించమని పేర్కొంది. చైనా లోని తైవాన్ అఫైర్స్ ఆఫీస్ విభాగం ప్రతినిధి ఝుఫెంగ్లియాన్ మాట్లాడుతూ.. " తైవాన్ వేర్పాటువాదులు బాహ్యశక్తులతో కుమ్మక్కు అయ్యే చర్యలపై బీజింగ్ అత్యంత అప్రమత్తంగా ఉంది. మా దృష్టిలోకి రానిది ఏదీ జరగనీయం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి తైవాన్ జలసంధిలో సుస్థిరత నెలకొల్పడానికి అన్ని చర్యలు తీసుకొంటాం" అన్నారు. మరోవైపు ఈ మోహరింపులు ఎందుకోసమనే అంశంపై పీఎల్‌ఏ ఎటువంటి ప్రకటన చేయలేదు. ఇటీవల తైవాన్ అధ్యక్షుడు లాయ్ చింగ్ తె అమెరికాకు చెందిన హవాయి, గువామ్‌లో పర్యటించారు. ఈ చర్యలు బీజింగ్‌కు తీవ్ర ఆగ్రహం కలిగించాయి. ఈ నేపథ్యంలో తైవాన్ చుట్టుపక్కల భారీగా సైనిక మోహరింపులు మొదలు పెట్టింది. దీనిపై తైవాన్ సీనియర్ అధికారి ఒకరు ఆంగ్ల వార్తా సంస్థతో మాట్లాడుతూ అమెరికాలో కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న కార్యవర్గానికి ఓ రాజకీయ సందేశం పంపడం కోసం బీజింగ్ ఇలా చేస్తోందని అభిప్రాయపడ్డారు. దాదాపు 70 రోజుల పాటు చైనా సైన్యం ప్లానింగ్ చేసి ఆమేరకు తాజాగా మోహరింపులు చేపట్టిందని తైవాన్ మిలిటరీ అంచనా వేసింది. ఇప్పటికే తైవాన్ అధ్యక్షుడు లాయ్ ప్రభుత్వం తమ దేశంపై బీజింగ్ సార్వభౌమ హక్కులను కొట్టిపారేసింది. మంగళవారం తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ స్పందిస్తూ గత మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో బీజింగ్ తన నౌకాదళాన్ని మోహరించిందని వెల్లడించింది. గతంలోచైనా చేసిన యుద్ధ విన్యాసాల కంటే ఇది తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొంది.

## కేరళపై కేంద్రం వివక్ష




కేరళలోని వామపక్ష ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఆ రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని, అటువంటి రాష్ట్రంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కత్తిగట్టినట్టు వ్యవహరించడం దారుణమని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ విమర్శించారు. కేరళ వామపక్ష ప్రభుత్వానికి, ఆ రాష్ట్ర ప్రజలకు మద్దతుగా సిఐటియు, ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు ఆధ్వర్యాన సంఘీభావ సభ విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో బుధవారం జరిగింది. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి విజూ కృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని రంగాల్లో ప్రత్యామ్నాయ విధానాలతో కేరళ ముందుకు సాగుతోందన్నారు. అక్షరాస్యత, వైద్య సౌకర్యాలు, కనీస వేతనాలు, భూ పంపిణీ, పౌరసరఫరాల వ్యవస్థ, రైతు పంటకు మద్దతు ధర, కార్మికులు, వ్యవసాయ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు. ఎనిమిది రకాల కూరగాయల పంటలతో సహా అన్ని పంటలకూ మద్దతు ధరలు ఇచ్చి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతు భరోసా పేరుతో ఇటీవల రైతులకు సహాయం చేస్తోందని, కానీ కేరళలో మొదటి నుంచి పంచాయతీల ద్వారా రూ.32 వేలు ఆర్థిక సహాయం రైతులకు అందిస్తోందన్నారు. వ్యవసాయ కార్మికులకు రోజువారీ వేతనం రూ.700, అసంఘటిత కార్మికులకు వెయ్యి రూపాయల కనీస వేతనం అమలు చేస్తుందన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రూ.14 వేల వేతనాన్ని అమలు చేస్తోందని చెప్పారు. ఎయిర్‌పోర్టును ప్రైవేట్‌వారికి కాకుండా తమకు అప్పగించాలని కేరళ ప్రభుత్వం కోరినా కేంద్రం నిరాకరించిందన్నారు. రాజ్యాంగం ప్రకారం కేరళకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల్లో కోతలు విధిస్తుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను స్తంభింపజేయడం వల్ల ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలన్న ఉద్దేశంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ఎపికి జగన్ ప్రభుత్వ హయాంలో రుణ పరిమితులు విధించని కేంద్రం, కేరళకు మాత్రం విధించిందని చెప్పారు. వయనాడ్‌లో సంభవించిన ప్రకృతి విపత్తులో వందల మంది మరణించడంతో పాటు వేలకోట్ల ఆస్తి నష్టం జరిగిందని, అయినా జాతీయ విపత్తు నిధి నుంచి కేరళ రాష్ట్రానికి కేంద్రం రూపాయి కూడా సహాయం చేయలేదన్నారు.

## సిరియాపై ఇజ్రాయిల్ విధ్వంసకాండ



డమాస్కస్ : సిరియా వ్యాప్తంగా ఇజ్రాయిల్ భారీగా విధ్వంసానికి తెగబడుతోంది. సిరియా భూభాగం లోపలకు ఇజ్రాయిల్ బలగాలు చొచ్చుకుపోయాయని సిరియా ప్రతిపక్ష యుద్ధ పర్యవేక్షక సంస్థ తెలిపింది. సిరియా నావికాదళాన్ని మొత్తంగా నాశనం చేశామని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ప్రకటించారు. దక్షిణ సిరియాలో నిస్సైనికీకరణ మండలాన్ని ఏర్పాటు చేస్తామని రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ పేర్కొన్నారు. సిరియాలో తీవ్రవాదం వేళ్ళూనుకోకుండా నివారించేందుకే ఈ చర్యలని చెప్పారు. అసద్ పంథాను ఎవరు అనుసరించినా వారికి అసద్‌కు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. అసద్‌ను పదవీచ్యుతుడిని చేసిన తర్వాత బఫర్ జోన్‌లోకి ప్రవేశించామని ఇజ్రాయిల్ ఇప్పటికే ప్రకటించింది. అయితే ఆ ప్రాంతాన్ని దాటి ఇంకా ముందుకెళ్లాయా లేదా అనేది స్పష్టంగా తెలియరాలేదు. ఈ బఫర్ జోన్‌ను 50ఏళ్ళ క్రితం ఏర్పాటు చేశారు. అయితే రాజధాని డమాస్కస్ లోపలకు చొచ్చుకు వెళ్ళామనడాన్ని ఇజ్రాయిల్ తిరస్కరిస్తోంది. గత 48గంటల్లో 350కి పైగా వైమానిక దాడులకు పాల్పడ్డామని మిలటరీ ప్రకటించింది. దేశంలోని వ్యూహాత్మక ఆయుధ నిల్వల కేంద్రాలను చాలావరకు ధ్వంసం చేసేశామని తెలిపింది. తీవ్రవాదుల చేతుల్లోకి ఆ ఆయుధాలు వెళ్ళకూడదనే ఉద్దేశ్యంతోనే ఈ దాడులు జరిపామంటూ సమర్ధించుకుంది. సిరియా నావికాదళానికి చెందిన రెండు నౌకాశ్రయాలపై ఒకేసారి క్షిపణి నౌకలతో దాడి చేశామని మిలటరీ తెలిపింది. అక్కడ మొత్తంగా 15నౌకలు వున్నాయని పేర్కొంది. అయితే వాటిల్లో ఎన్ని నౌకలపై దాడి చేశామన్నది వివరించలేదు. సోవియట్ శకానికి చెందిన ఆరు క్షిపణి నౌకలు దాడికి గురయ్యాయని ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థ అంబ్రే వెల్లడించింది. కాగా ప్రస్తుతం సిరియాలో ఎక్కువ భాగాన్ని నియంత్రిస్తున్న హయత్ తహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) నేతృత్వంలోని తీవ్రవాద గ్రూపుల నుండి ఎలాంటి స్పందన వెలువడలేదు.

## తెలంగాణలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు సాధ్యం కాదు

న్యూఢిల్లీ: తెలంగాణలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు సాధ్యం కాదని కేంద్రం మరోసారి స్పష్టం చేసింది. తెలంగాణ లో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ స్థాపనకు అవకాశం లేదని పరోక్ష్యంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు పై కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు బుధవారం లోక్ సభలో బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు ముడి ఇనుము నిల్వల కేటాయింపు అంశాన్ని పెద్దపల్లి గడ్డం వంశీకృష్ణ లేవనెత్తారు. ఈ ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రాతపూర్వక సమాధానం ఇచ్చారు. తెలంగాణలోని మహబూబాబాద్, వరంగల్, కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలలో తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(టీఎస్ఎండీసీఎల్) కు ఎలాంటి ముడి ఇనుము, ఖనిజ నిల్వలు కేటాయించలేదని వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు వీలుగా తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు 65.20 చదరపు కిలోమీటర్ల పరిధిలో ముడి ఇనుము, ఖనిజ నిల్వల కోసం 2019లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్ర ఉక్కు శాఖ తో పాటు ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ పరిశీలించాయని తెలిపారు. ఈ పరిశీలనలో తెలంగాణలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా(సెయిల్) ఆధ్వర్యంలో సమీకత స్టీల్ ప్లాంట్ సాధ్యం కాదని పరిశీలనలో స్పష్టమైందని చెప్పారు. ముడి ఇనుము, ఖనిజ ఏరియా ను రిజర్వు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను 2021లో రాష్ట్రానికి తిరిగి పంపించినట్టు సమాధానంలో స్పష్టం చేశారు.

## అరుదైన లోహాలను కొల్లగొట్టేందుకు మోడీ సర్కార్ కసరత్తు



చెన్నై : దేశ ప్రజలపై భారాలు మోపుతూ, ప్రకృతి సంపదను ధ్వంసం చేస్తూ దేశంలోని బడా కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమల్జేస్తోందని సీపీఐ(ఎం) సమన్వయకర్త, పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్ విమర్శించారు. దేశంలో అత్యంత అరుదైన ఖనిజాలను కూడా భూగర్భం నుంచి వెలికి తీసి ఆ సంపదనంతా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మోడీ సర్కార్ సిద్ధమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తమిళనాడులోని దిండిగల్ జిల్లాలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. మదురైలో టంగ్‌స్టన్ సహా దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో అత్యంత అరుదైన ఖనిజాలను తవ్వితీసి బడా కార్పొరేట్లకు కోట్లవర్షం కురిపించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల కార్యాచరణ ప్రకటిం చిందని, ఈ దుర్మార్గమైన విధానాన్ని ప్రజలందరూ తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. మదురైలో అరుదైన టంగ్‌స్టన్ ఖనిజ తవ్వకాలను చేపట్టాలనే నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల శాసనసభలో తీర్మానాన్ని ఆమోదించడాన్ని కరత్ ఈ సందర్భంగా స్వాగతించారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను ఇతర రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు కూడా వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు జి రామకృష్ణ, కేంద్ర కమిటీ సభ్యులు యు వాసుకి నాయకులు పాల్గొన్నారు.

## పెరిగిన మానవ అక్రమ రవాణా

వియన్నా : అంతర్జాతీయంగా మానవుల అక్రమ రవాణా పెరిగిందని ఐక్యరాజ్య సమితి సంస్థ యుఎన్‌ఓడిసి పేర్కొంది. ఈ మేరకు బుధవారం ఒక నివేదికను వెలువరించింది. 2019లో కరోనా ముందు నాటి స్థాయితో పోల్చితే 2022లో ఈ అక్రమ రవాణా బాధితుల సంఖ్య 25శాతం మేరా పెరిగిందని పేర్కొంది. వ్యక్తుల అక్రమ రవాణాపై 2024 గ్లోబల్ రిపోర్ట్‌ను మాదకద్రవ్యాలు, నేరాలపై ఐక్యరాజ్య సమితి కార్యాలయం (యుఎన్ఓడిసి) ప్రచురించింది. ఇందుకు దారిద్ర్యం, ఘర్షణలు, వాతావరణ విపత్తులు వంటి అంశాలను కారణాలుగా చూపింది. వీటివల్ల ప్రజలు దోపిడీకి గురి కావడానికి అవకాశాలు పెరిగాయని పేర్కొంది. బాలల రవాణా, బలవంతంగా కార్మికులను తరలించడం, అలాగే బలవంతంగా నేరాలు చేయించడం వంటి అంశాలు కూడా ఇదే కాలంలో పెరిగాయని ఆ నివేదిక పేర్కొంది. అంతర్జాతీయంగా చూసినట్లైతే వెట్టి చాకిరి కోసం తరలించే బాధితుల సంఖ్య 2019తో పోలిస్తే 2022లో 47 శాతం పెరిగింది. బాలల బాధితుల సంఖ్య 31 శాతం పెరిగింది. ఇక బాలికల అక్రమ రవాణా 38 శాతం పెరిగిందని నివేదిక పేర్కొంది. 156 దేశాలకు చెందిన డేటాను ఈ నివేదిక విశ్లేషించింది. ప్రపంచవ్యాప్తంగా 2022లో ఈ అక్రమ రవాణా బాధితుల్లో మహిళలు, బాలికలు 61 శాతం వున్నారని వెల్లడించింది. వీరిలో 60శాతం మంది బాలికలను లైంగిక దోపిడీ కోసమే బలవంతంగా తరలించారని పేర్కొంది. ఆన్‌లైన్ కుంభకోణాలతో సహా బలవంతంగా నేరాలకు పాల్పడేలా చేయడం కూడా బాగా పెరిగిందని పేర్కొంది. 2016లో ఇటువంటి నేరాల సంఖ్య కేవలం ఒక్క శాతమే వుండేదని 2022నాటికి 8శాతానికి పెరిగిందని నివేదిక తెలిపింది.

ఇందుకు పాల్పడేవారిని జవాబుదారీగా చేయడానికి బలోపేతమైన క్రిమినల్ జస్టిస్ చర్యలు తీసుకోవాల్సి వుందని యుఎన్‌ఓడిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఘడా వాలీ పిలుపిచ్చారు. బాధితులను కాపాడేందుకు, దీన్నుండి బయటపడిన వారికి సాయమందించేందుకు దేశాల మధ్య సహకారం కూడా పెరగాల్సి వుందన్నారు.

# చక్కని ఆరోగ్యం



## చలికాలంలో మార్నింగ్ వాక్ చేస్తున్నారా?

చలికాలంలో మార్నింగ్ వాకింగ్ చేసే వాళ్ళు గుండెపోటు వచ్చి ఒక్కసారిగా కుప్పకూలిపోతున్నారు. అసలు చలికాలానికి గుండెకు ఉన్న సంబంధం ఏమిటి..? చలికాలంలోనే అది కూడా తెల్లవారుజాము సమయంలోనే ఎక్కువగా గుండెపోటు రావడానికి గల కారణం ఏమిటి..? ఎండాకాలం, వానాకాలంతో పోల్చితే చలికాలంలో ఎక్కువగా గుండెపోట్లు సంభవిస్తున్నాయి. చల్లని వాతావరణానికి రక్తనాళాలు సంకోచిస్తాయి. రక్తప్రవాహం తగ్గి గుండెపై ఒత్తిడి ఏర్పడుతుంది. రక్తపీడనం ఎక్కువైతే గుండెపోటు వచ్చే ప్రమాదముంది. అధిక శారీరక శ్రమ, నిద్రలేమి, పని ఒత్తిడి, మానసిక సమస్యలు, తదితర కారణమని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. చలిలో శారీరక శ్రమ ఒకింత హానికరమేనని వైద్యనిపుణులు చెబుతున్నారు. చలిలో ఎలాంటి రక్షణ లకుండా ఆకస్మికంగా వ్యాయామాలు చేయటం వల్ల గుండె పనితీరు క్షీణిస్తుంది. గుండె సంబంధ సమస్యలు ఉన్న వారు చలికాలంలో తేలికపాటి వ్యాయామాలు ఎంచుకోవాలి. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు కార్డిసోల్ లెవల్స్ (ఒత్తిడి హార్మోన్స్) పెరుగుతాయి. రకం గడ్డకట్టే ధోరణి ఉదయం పూటే ఎక్కువగా ఉంటుంది. చల్లని వాతావరణంలో వ్యాయామం చేయాల్సి వస్తే నెమ్మదిగా ప్రారంభించి శరీరం కుదుటపడిన తర్వాత మోతాదు పెంచాలి. వీలైనంత వరకు బయట ప్రదేశాల్లో కాకుండా ఇంటి పరిసరాల్లోనే నడక, సాధారణ వ్యాయామాలు చేయడం మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ధ్యానం, ప్రాణాయామం వంటి వాటితో ప్రయోజనం ఉంటుంటుందంటున్నారు. మధుమేహం, రక్తపోటు, గుండెజబ్బులు ఉన్నవారు చలికాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి. శరీర ఉష్ణోగ్రతలను సరైన స్థాయిలో ఉంచే దుస్తులు ధరించాలి. దీర్ఘకాలిక వ్యాధులు, గుండె సంబంధ వ్యాధులు ఉన్నవారు తల, చెవులు, చేతులు, కాళ్లు వంటి భాగాలను చలి గాలికి గురికాకుండా రక్షించుకోవాలి. ధూమపానం, మద్యం అలవాటు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎప్పటికప్పుడు రక్తపోటును పరీక్షించుకుంటూ నియంత్రించుకోవాలి. ఈ కాలంలో కూరగాయలు, పండ్లు, గింజలు, ప్యాటీ ఆమ్లాలు కలిగిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. వేడి సూప్స్ గోరు వెచ్చని నీరు తాగటం మంచిది. చలిలో దాహం అనిపించకపోయినా తగినంత నీరు తీసుకోవాలి. డీహైడ్రేషన్ కారణంగా గుండెపై ఒత్తిడి పెరగవచ్చు. చలి వాతావరణానికి రక్తనాళాలు మూసుకుపోతాయి.

రక్తం గడ్డకడుతుంది. ఇటీవల గుండెపోటు మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. రాత్రి 10 నుంచి ఉదయం 5గంటల మధ్య ఛాతినొప్పి, తలనొప్పి వచ్చే అవకాశముంటుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రులకు వెళ్లాలి. మధుమేహ బాధితులు ఉదయం 7 గంటల తర్వాత వ్యాయామం చేయాలి. రక్తం పలుచబడే మాత్రలు తప్పనిసరిగా వాడాలి. లేనిపక్షంలో గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్‌లు రావొచ్చు. చల్లని గాలులతో శ్వాసకోశ సమస్యలు తలెత్తి గుండెను ప్రభావితం చేస్తాయి. చలికాలంలో ధూమపానం చేసేవారికి గుండెపోటు వచ్చే అవకాశాలు పదిరెట్లు ఎక్కువగా ఉంటాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## శీతాకాలంలో నారింజ పండ్లు తినొచ్చా?



శీతాకాలంలో వాతావరణం చల్లగా ఉంటుంది. ఈ కాలంలో వ్యాధులు వేగంగా దాడి చేస్తాయి. అందుకు కారణం బలహీన రోగనిరోధకత. అయితే ఈ కాలంలో వచ్చే నారింజ పండ్లు తింటే రోగనిరోధకత మరింత బలపడుతుందా? లేదంటే బలహీనపడుతుందా? అనే విషయం చాలా మందికి తెలియదు. చలికాలంలో చల్లటి వాతావరణం కారణంగా చాలా మంది ఈ సీజన్‌లో సీజనల్ ఫ్రూట్స్ అయిన నారింజలను తినడానికి వెనుకాడతారు. నారింజ పండ్లను తింటే జలుబు, ఫ్లూ వస్తాయని భయపడుతుంటారు. నిజానికి, ఈ పండులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. చలికాలంలో దీనిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అందుకే నారింజ పండును తప్పనిసరిగా ఈ కాలంలో తినాలని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు. నారింజ పండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ పండులోని పీచు ఆకలిని నివారిస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. చలికాలంలో చలిగాలుల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి. ఈ వ్యాధితో పోరాడటానికి బలమైన రోగనిరోధక శక్తిని కలిగి ఉండటం అవసరం. ఆరెంజ్ ఫ్రూట్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పూర్తి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. నారింజలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది పేగులను బాగా శుభ్రపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఆరెంజ్ పండులో విటమిన్ సి, ఇ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉంటాయి. దీన్ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మం శుభ్రపడుతుంది. ముఖంపై ముడతలు తగ్గుతాయి. అంతేకాకుండా ఇది చర్మ కణాలను పునరుత్పత్తి చేస్తుంది. బ్లాక్ హెడ్స్, మచ్చల వల్ల ఏర్పడే మచ్చలను తొలగిస్తుంది. పొటాషియం స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు, గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

కానీ నారింజలో పొటాషియం కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి దీన్ని రెగ్యులర్ వినియోగం హృదయనాళ వ్యవస్థను బలోపేతం చేయడానికి, సరిగ్గా పని చేయడానికి సహాయపడుతుంది. నారింజలోని సిట్రిక్ యాసిడ్ కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. ఇది మూత్రంలో సిట్రేట్ స్థాయిని పెంచుతుంది. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా నిరోధిస్తుంది.

## దోమలకు ఇష్టమైన బ్లడ్ గ్రూప్ ఏంటో తెలుసా?



దోమ కుట్టడం వల్ల మనిషికి అనేక జబ్బులు వస్తాయి. డెంగ్యూ ,మలేరియా, చికెన్ గునియా వంటి జబ్బులు దోమల ద్వారా వ్యాపిస్తాయి. అయితే ఈ దోమలు కూడా ఎవరిని పడితే వారిని కుట్టవు.. వాటికి నచ్చిన బ్లడ్ గ్రూప్ ఉన్నవారిని మాత్రమే ఎక్కువగా కుడతాయట.. దీని గురించి నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి. వర్షాకాలం, చలికాలం ఎప్పుడైనా పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే దోమలు ఎక్కువగా పెరుగుతాయి.. బెడద కూడా రెట్టింపు గానే ఉంటుంది.. అయితే కొందరు ఎక్కువగా దోమ కాటికి గురవుతుంటారు. తమ పక్కన ఉన్నవాళ్లు ఎక్కువ దోమలు కుడుతున్నాయని.. అంటూ ఉంటారు. కానీ పక్కనే ఉన్న మరి కొంతమందికి మాత్రం ఎలాంటి ఇబ్బంది ఉండదు. దోమలు కొందరినే ఎక్కువగా కుడుతుంటాయి.. మరికొందరినీ తక్కువగా కుడుతుంటాయి.. అయితే, వీటన్నిటికీ అనేక కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.. కొందరిని కుట్టకపోవడం, కొందరికి ఎక్కువగా కుట్టడం వెనుక.. దోమల ఆకర్షణకు కారణమైన జీవనశైలి, ఆహారమే ప్రధాన కారణాలని తాజా రిపోర్ట్స్ చెబుతున్నాయి. దోమ కుట్టడం వల్ల మనిషికి అనేక జబ్బులు వస్తాయి. డెంగ్యూ ,మలేరియా, చికెన్ గునియా వంటి జబ్బులు దోమల ద్వారా వ్యాపిస్తాయి. అయితే ఈ దోమలు కూడా ఎవరిని పడితే వారిని కుట్టవు.. వాటికి నచ్చిన బ్లడ్ గ్రూప్ ఉన్నవారిని మాత్రమే ఎక్కువగా కుడతాయట. మనకు తెలిసిన ఎనిమిది రకాల బ్లడ్ గ్రూపులు వేటికి అవే ప్రత్యేకమైన లక్షణాలను కలిగి ఉంటాయి. ఇందులో ఎక్కువగా ఓ పాజిటివ్ ఓ నెగటివ్ వ్యక్తులను మాత్రమే దోమలు ఎక్కువగా కుడతాయని రీసెంట్‌గా జరిగిన రీసర్చ్‌లో తెలిసింది. ఓ బ్లడ్ గ్రూప్‌తో పాటు బ్లడ్ గ్రూప్ వారినే దోమలు ఎక్కువగా కుడతాయని నిపుణులు చెబుతున్నారు.. మిగితా బ్లడ్ గ్రూప్ లని తక్కువగా కుడతాయట. మరో ఇంట్రెస్టింగ్ విషయం ఏమిటంటే ఈ దోమల్లో కేవలం ఆడ దోమ మాత్రమే మనుషులను కుడతాయి.. అలాగని మనిషి రక్తమే వాటి ఆహారం కాదు. వాటి సంతాన ఉత్పత్తి పెరగడం అంటే గుడ్ల కోసం మనుషుల రక్తాన్ని తాగుతాయి. ఆడ దోమ 200 నుంచి 300 వరకు గుడ్లను పెడుతుంది. అంటే దోమలు వాటి కడుపు నింపుకోవడమే కాకుండా.. వాటి సంతాన అభివృద్ధికి మన రక్తం ఉపయోగపడుతుంది.. అని తాజా సర్వేలో తెలిసింది. మనం తీసుకునే పదార్థాలు మన శరీర రసాయన శాస్త్రాన్ని ఎక్కువగా ప్రభావితం చేస్తాయి. దాన్నిబట్టి దోమలు తక్కువ లేదా ఎక్కువ ఆకర్షణకు గురవుతాయి.. షుగర్ ఆల్కహాల్ ఎక్కువగా తీసుకుంటే కీటకాలను ఉత్సాహపరిచేలా శరీరం నుంచి ఒక విధమైన సువాసన వస్తుంది.. కొన్ని ఆహారాలు శరీర ఉష్ణోగ్రత జీవితమే ప్రభావితం చేస్తాయి.. ఇవి కూడా దోమల ఆకర్షణకు కారణమవుతాయని చెబుతున్నారు నిపుణులు..

## ఇన్‌స్టంట్ కాఫీకి ఫిల్టర్ కాఫీకి తేడా..



కాఫీ అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి.. మార్నింగ్ లేచి పొద్దునే ఒక్క కాఫీ తాగితే చాలు అని అనుకునే వాళ్లు చాలా మందే ఉంటారు. అయితే కొందరికి ఏ కాఫీ తాగాల్లో అర్థం కాదు. అయితే కాఫీల్లో ఏ కాఫీ బెస్ట్ అంటే? ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా తాగే హాట్ డ్రింక్స్‌లో కాఫీ ఒకటి.. ముఖ్యంగా ఈ కాఫీలో రెండు రకాలు ఉంటాయి. ఒక్కటి ఇన్‌స్టంట్ కాఫీ, మరోక్కటి ఫిల్టర్ కాఫీ.. చాలా మందికి ఈ రెండింటి మధ్య తేడా తెలీదు..తెలిసినవారికి ఆ రెండింటీలో ఏది మంచిదో అని డౌట్ కూడా ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా తాగే హాట్ డ్రింక్స్‌లో కాఫీ ఒకటి.. ముఖ్యంగా ఈ కాఫీలో రెండు రకాలు ఉంటాయి. ఒక్కటి ఇన్‌స్టంట్ కాఫీ, మరోక్కటి ఫిల్టర్ కాఫీ.. చాలా మందికి ఈ రెండింటి మధ్య తేడా తెలీదు..తెలిసినవారికి ఆ రెండింటీలో ఏది మంచిదో అని డౌట్ కూడా ఉంటుంది. ఇన్‌స్టంట్ కాఫీని ఎలా తయారు చేస్తారంటే.. కాఫీ గింజల పొడితో చేస్తారు. కాఫీ పొడిని చేయడానికి రకరకల పద్ధతులను ఫాలో అవుతూ ఉంటారు. ఈ పొడి మనకు మార్కెట్లో దొరుకుతాయి. ఈ పొడి పాలలో లేదా నీటిలో కలుపుకొని తాగుతూ ఉంటారు. ఫిలర్ట్ కాఫీని కాఫీ గింజల ముక్కలతో తయారు చేస్తారు. ఈ కాఫీ రుచిగా, సువాసన కూడా సూపర్‌గా ఉంటుంది. ఇన్‌స్టంట్ కాఫీ కంటే ఫిలర్ట్ కాఫీయే చాలా బాగుంటుంది. ముఖ్యంగా ఈ కాఫీ సువాసన చాలా అద్భుతంగా ఉంటుంది. అయితే ఈ రెండింటిలోనూ యాంటి ఆక్సిడెంట్లు, కెఫిన్‌లు ఉంటాయి. పాలిఫినాల్స్, హైడ్రాక్సీసిన్నమిక్ యాసిడ్స్ ఫిలర్ట్ కాఫీలో ఉంటాయి. ఇవి ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి అందుకే పలువురు వైద్య నిపుణులు కూడా ఫిల్టర్ కాఫీ మంచిదని చెబుతూ ఉంటారు. ఇంకా ఇన్‌స్టంట్ కాఫీ విషయానికి వస్తే అందులో కెఫిన్ ఎక్కువగా ఉంటుంది. దానికి కారణం ఏంటంటే కాఫీ గింజల్లో ఎక్కువ పోషకాలు ఉంటాయి. మీరు ఇన్‌స్టంట్ కాఫీ తాగ్గినా, లేక ఫిల్టర్ కాఫీ తాగ్గినా లిమిటెడ్‌గా తాగ్గితే మంచిది..అలా అయితే మంచి హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. ఇన్‌స్టంట్ కాఫీలో క్రీమర్స్ యాడెడ్ షూగర్స్ ఎక్కువగా ఉండడంతో రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయి. ఫిల్టర్ కాఫీలో షూగర్ లేదా పాలు కలపకుండా తాగితే చక్కెర స్థాయిపై ఎలాంటి ప్రభావం ఉండదు. అయితే ఇన్‌స్టంట్ కాఫీ కంటే ఫిల్టర్ కాఫీ చాలా టేస్టిగా ఉంటుంది. అలాగే ఫిల్టర్ కాఫీలో కెఫిన్ ఎక్కువగా ఉంటుంది.

## ఆయుర్వేద డిటాక్స్ టీతో ఎన్ని ప్రయోజనాలో తెలుసా..?

ఈ ఆయుర్వేద టీని CCF టీ అని కూడా అంటారు. జీలకర్ర, కొత్తిమీర, సోపుతో చేసిన ఈ టీని తాగడం వల్ల జీర్ణ ప్రయోజనాలను కూడా అందిస్తుంది. నిపుణులు ఈ టీ కొన్ని ప్రయోజనాల గురించి వెల్లడించారు. ఆరోగ్యానికి సంబంధించిన ఏదైనా సమస్య ఉంటే, చాలా మందికి వివిధ రకాల మందులు తీసుకునే అలవాటు ఉంటుంది. అవి చాలా దుష్ప్రభావాలను కలిగిస్తాయి. మీకు ఏదైనా సమస్య ఉంటే ఇంట్లోనే చికిత్స చేసుకోవచ్చు. అనేక సాధారణ సమస్యలను ఎదుర్కోవటానికి ఆయుర్వేద టీని తీసుకోవచ్చు. ఆయుర్వేద వైద్యురాలు దీక్షా భావ్‌సర్ ఇటీవల అనేక సమస్యల నుండి ఉపశమనం కలిగించే ఆయుర్వేద డిటాక్స్ టీ గురించి చెప్పారు. ఈ టీ ప్రయోజనాలు, దానిని ఎలా తయారు



చేయాలో తెలుసుకోండి. ఈ ఆయుర్వేద టీని CCFటీ అని కూడా అంటారు. జీలకర్ర, కొత్తిమీర, సోపుతో చేసిన ఈ టీని తాగడం వల్ల జీర్ణ ప్రయోజనాలను కూడా అందిస్తుంది. నిపుణులు ఈ టీ కొన్ని ప్రయోజనాల గురించి వెల్లడించారు.

ఈ టీ చేయడానికి ముందుగా ఒక జార్లో టీని సిద్ధం చేయండి. దీని కోసం, అన్ని వస్తువులను సమాన పరిమాణంలో కలపండి. వాటిని గాజు పాత్రలో ఉంచండి. టీ చేయడానికి ఒక పాన్‌లో ఒక లీటరు నీటిని వేడి చేసి, ప్రతి వ్యక్తికి అనుగుణంగా 1 టీస్పూన్ జీలకర్ర, సోపు, కొత్తిమీర వేసి కనీసం 7-10 నిమిషాలు వేడినీటిలో ఉంచండి. మరిగిన తర్వాత వడగట్టి తాగాలి. ఈ టీ తాగడానికి సరైన సమయం ఏంటో తెలుసుకోండి. ఈ టీని ఉదయం ఖాళీ కడుపుతో,

తిన్న 1 గంట తర్వాత తీసుకోవచ్చు. అయినప్పటికీ మీరు మీ స్త్రీ జననేంద్రియ నిపుణుడిని సంప్రదించకుండా గర్భధారణ సమయంలో దీనిని తీసుకోవడం మానుకోవాలి. ఎందుకంటే ఫెన్నెల్ గింజలు రుతుక్రమ ప్రవాహాన్ని ప్రేరేపిస్తాయి లేదా రక్తం గడ్డకట్టే సామర్థ్యానికి ఆటంకం కలిగిస్తాయి.



# సినిమా



## సూపర్ క్రేజీ టాక్.. అమెరికన్ నటితో స్ట్రీట్ ఫైటర్‌గా ధనుష్!



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది లీడింగ్ స్టార్ యాక్టర్లలో ఒకడిగా నిలిచాడు ధనుష్ తెలుగు, తమిళం, పాన్ ఇండియాతోపాటు హాలీవుడ్ స్థాయిలో కూడా ధనుష్‌కు సూపర్ క్రేజ్ ఉందని తెలిసిందే. ది ఎక్స్‌ట్రార్డినరీ ఫకిర్, ది గ్రే మ్యాన్ సినిమాలతో హాలీవుడ్‌లో కూడా ఎంట్రీ ఇచ్చిన ధనుష్.. మరో సినిమా చేయబోతున్నాడన్న వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ సారి ధనుష్ స్ట్రీట్ ఫైటర్‌గా మారబోతున్నాడట. తాజా టాక్ ప్రకారం పాపులర్ అమెరికన్ నటి సిడ్నీ స్వీనీతో జతకట్టబోతున్నాడట. ధనుష్, సిడ్నీ స్ట్రీట్ ఫైటర్ టైటిల్‌తో రాబోతున్న సినిమాలో కలిసి నటించబోతున్నారని ఇండస్ట్రీ సర్కిల్లో కథనాలు రౌండప్ చేస్తున్నాయి. సోనీ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనుందని తెలుస్తుండగా.. దీనిపై ధనుష్ లేదా మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ప్రస్తుతానికి ఈ వార్త అఫీషియల్ కాకున్నా మూవీ లవర్స్, అభిమానులు మాత్రం ధనుష్‌ను అప్పుడే స్ట్రీట్ ఫైటర్‌గా ఊహించేసుకుంటున్నారు. కాగా సిడ్నీ స్వీని అప్‌కమింగ్ స్పోర్ట్స్ బయోపిక్‌లో మాజీ ప్రొఫెషనల్ బాక్సర్ క్రిస్టీ మార్టిన్‌గా కనిపించనుంది. ధనుష్ ఖాతాలో శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో చేస్తున్న కుబేర, స్వీయ దర్శకత్వంలో ఇడ్లీ కడై, ఆనంద్ ఎల్ రాయ్ డైరెక్షన్‌లో తేరే ఇష్క్ మే సినిమాలతోపాటు అరుణ్ మథేశ్వరన్ ఇళయరాజా బయోపిక్ ఉన్నాయి. మరి రాబోయే రోజుల్లో స్ట్రీట్ ఫైటర్‌పై ఏదైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి.

## నన్ను అలా పిలవకండి.. అభిమానులకు అజిత్ విజ్ఞప్తి



తమిళ అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్ తన అభిమానులకు మరోసారి విజ్ఞప్తి చేశాడు. తనను (కడవులే అజిత్) దేవుడు అజిత్ అని పిలవవద్దని తెలిపాడు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా స్పెషల్ నోట్ విడుదల చేశాడు. ఇటీవల మూవీ ఈవెంట్‌లలో లేదా మీటింగ్స్‌లలో నన్ను (కా.. అజితే) కడవులే అజిత్ అని పిలుస్తున్నారు. ఈ పిలుపు నాకు ఇబ్బందిగా అనిపిస్తుంది. నేను ఇలాంటివి జీర్ణించకోలేకపోతున్నాను. దయచేసి ఇలా పిలవడం ఆపండి. నేను నా పేరుతో మాత్రమే పిలవడానికి ఇష్టపడతాను. అజిత్ అని పిలవండి చాలు.. ఇతరులను ఇబ్బంది పెట్టకుండా కష్టపడి పని చేయండి. మీ ఫ్యామిలీని జాగ్రత్తగా చూసుకోండి మరియు చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఉండండి. అంటూ అజిత్ రాసుకొచ్చాడు. అయితే అజిత్ ఇంతకుముందు కూడా ఇలాంటి ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. తనను తలా  అని పిలవవద్దంటూ అభిమానులను కోరాడు. దీంతో అభిమానులకు మళ్లీ విజ్ఞప్తి చేయడంతో ఈ విషయం తమిళ ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది. సినిమాల విషయానికి వస్తే.. అజిత్ ప్రస్తుతం 'విదా ముయార్చి' సినిమాతో పాటు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. 'విదా ముయార్చి' సినిమాకు మాగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయిక నటిస్తుంది.

## జాతి రత్నాలు డైరెక్టర్‌తో విశ్వక్‌సేన్ సినిమా



ఇటీవలే మెకానిక్ రాకీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు విశ్వక్ సేన్  థియేటర్లలో మిక్స్‌డ్ రెస్పాన్స్ రాబట్టుకున్న ఈ చిత్రం త్వరలో ఓటీటీలో సందడి చేసేందుకు రెడీ అవుతోంది. కాగా ఇప్పుడిక కొత్త సినిమా అప్‌డేట్‌తో అందరి ముందుకొచ్చాడు విశ్వక్‌సేన్. ఇంతకీ నెక్స్ట్ సినిమా ఏ డైరెక్టర్‌తో చేస్తున్నాడనేదే కదా.. మీ డౌటు. జాతి రత్నాలు సినిమాతో డైరెక్టర్‌గా సూపర్ బ్రేక్ అందుకున్న అనుదీప్ కేవీతో కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. అంతేకాదు. ఈ సినిమా టైటిల్ లుక్ కూడా విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రానికి ఫంకీ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. సినిమా ఫన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతున్నట్టు అనౌన్స్‌మెంట్ పోస్టర్ ద్వారా చెప్పి క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు అనుదీప్. నేడు పూజా సెర్మనీ జరుగగా.. సంక్రాంతి 2025 తర్వాత రెగ్యులర్ షూటింగ్ మొదలు కానున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఆషికా రంగనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నట్టు సమాచారం. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం అనుదీప్ మార్క్ హ్యూమర్ టచ్‌తో సాగే ఎలిమెంట్స్‌తో ఉండబోతున్నదని టైటిల్ లుక్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. మరిన్ని వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.

## తలైవా బర్త్‌డే స్పెషల్.. రజనీ అభిమానులకు డబుల్ ట్రీట్



ఇండియన్ సూపర్ స్టార్ రజనీకాంత్ రేపు (12న) తన 74వ పుట్టినరోజు జరుపుకుంటున్న విషయం తెలిసిందే. మరోవైపు సినిమా ఇండస్ట్రీలో 50 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నాడు. ఇదిలావుంటే ఆయన బర్త్‌డే కోసం అభిమానులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. 'వెట్టాయన్' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న తలైవా ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ సినిమాను సన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్‌తో రజనీకాంత్ జోడీ కట్టుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. గోల్డ్ స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంగా ఈ చిత్రం రూపొందుతుండగా ఇప్పటికే విడుదలైన ప్రోమో ఆకట్టుకుంటుంది. అయితే ఈ సినిమా నుంచి తలైవా బర్త్ డే కానుకగా.. రిలీజ్ డేట్‌తో పాటు స్పెషల్ గ్లింప్స్ వదలనున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై ఈరోజు రాత్రి క్లారిటీ రానుంది. మరోవైపు తలైవా నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'జైలర్'. గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి ఈ చిత్రం రూ.600 కోట్లకు పైగా వసూలు చేసింది. సన్ పిక్చర్స్ నిర్మాణంలో వచ్చిన ఈ సినిమాకు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని దర్శకుడు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమా రెండో భాగానికి కూడా నెల్సన్ దర్శకత్వం వహించనున్నాడు. అయితే ఈ మూవీ అనౌన్స్‌మెంట్‌ను కూడా తలైవా బర్త్‌డే రోజు ప్లాన్ చేసినట్లు తెలుస్తుంది. దీంతో రజనీ అభిమానులు రెట్టింపు ఆనందంలో ఉన్నారు.




## కుటుంబ వివాదంపై స్పందించిన మంచు విష్ణు

ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు.. అతడి కుమారుడు మంచు మనోజ్‌ల మధ్య గొడవ జరుగుతున విషయం తెలిసిందే. కుటుంబ వివాదం నేపథ్యంలో ప్రస్తుతం మోహన్ బాబు ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణ నెలకొన్నది. అయితే ఈ విషయంపై తాజాగా మోహన్ బాబు పెద్ద కొడుకు మంచు విష్ణు స్పందించాడు. ప్ర ఇంట్లోనూ సమస్యలు ఉంటాయి. ఆ సమస్యలు పరిష్కారం అవ్వాలని పెద్దలు కోరుకుంటారు. ఈ విషయంలో ఎవరో ఒకరు తగ్గుతారు అనేది ఒక హోప్ ఉంది. ఈ విషయంపై మాట్లాడటానికి చాలా ఎమోషన అవుతున్నాను. మా నాన్న ఏదైనా తప్పు చేసి ఉంటే అది మమ్మల్ని విపరీతంగా ప్రేమించడం. నేను మీడియ మిత్రులకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా. ఈ విషయాన్ని సెన్సేషన్ చేయకండి. ప్రజల్లో మాకు గుర్తింపు ఉంది. ప్రజల్లో తీసుకువెళ్లడం కరెక్టే కానీ కొంతమంది వారి లిమిట్స్ దాటి వ్యవహారిస్తున్నారు. దీని వలన మా అమ్మ ఆస్పత్రిలో చేరింది. ఇంటికి పెద్ద కొడుకుగా నేను చాలా బాధపడుతున్నా. నిన్న జరిగిన ఘర్షణలో మా నాన్నకు కూడ గాయాలు అయ్యాయి. నేను కన్నప్ప పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కోసం అమెరికాలో ఉన్నప్పుడు ఇంట్లో గొడ జరుగుతుందని నాకు ఫోన్ వచ్చింది. ఈ విషయం తెలియగానే అన్నీ ఆపుకోని వచ్చేశాను. కుటుంబ ఇంపార్టెంట్. నిన్న మార్నింగ్ ఇక్కడికి వచ్చాను. నేను లేని మూడు నాలుగు రోజుల్లో ఇంత జరిగింది. నిన్న జరిగి ఘటనలో ఒక రిపోర్టర్‌కు గాయలు అయ్యాయి. ఇది అనుకోకుండా జరిగింది. ఉద్దేశపూర్వకంగా ఎవరిని హ చేయాలి అనుకోలేదు దయచేసి మా నాన్నపై దుష్ప్రచారాలు చేయొద్దు అంటూ విష్ణు కోరాడు.

# కాంగ్రెస్‌ను చంపేస్తారా.. జాతీయ నాయకులపై జగ్గారెడ్డి ఫైర్

కాంగ్రెస్ జాతీయ నాయకులపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐసీసీ నాయకుల తీరుపై ఆయన మండిపడ్డారు. ఏఐసీసీ కార్యదర్శి విష్ణుతో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ వ్యవహారం సరిగ్గా లేదని జగ్గారెడ్డి తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను చంపేస్తారా అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసలు ఏఐసీసీ కార్యదర్శి విష్ణు, ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ రాష్ట్రంలో ఉన్నారా.. వేరే రాష్ట్రానికి వెళ్లిపోయారా అని ప్రశ్నించారు. అధికార పార్టీ అంటే ఎలా ఉండాలి.. ఇలాగేనా అధికార పార్టీ ఉండే తీరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఏం చేస్తున్నారో మీకైనా అర్థమవుతోందా అని మండిపడ్డారు. తెలంగాణలో నామినేటెడ్ పోస్టులతో పాటు పార్టీ పదవుల కేటాయింపుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కీలక నేతలైన తమకు తెలియకుండా నియామకాలు జరుగుతుండటంపై జగ్గారెడ్డి ఫైర్ అయినట్లు తెలుస్తోంది.

**పదవుల పంపకంపై..**

పార్టీలో పదవులు, ప్రభుత్వంలో నామినేటెడ్ పోస్టులకు సంబంధించి స్థానిక నేతలకు సరైన సమాచారం ఉండకపోవడంపై జగ్గారెడ్డి ఏఐసీసీ నేతలపై ఆగ్రహం వ్యక్తం



చేశారు. తమతో ఎలాంటి చర్చలు జరపకుండానే పేర్లు ప్రకటిస్తున్నారని జగ్గారెడ్డి తెలిపారు. తమకు తెలియకుండా కొత్తవారిని పదవుల కోసం సిఫార్సు చేస్తున్నారని, అధిష్ఠానం ఫైనల్ చేసిన తర్వాత తమకు తెలుస్తోందన్నారు. ఇలాచేస్తే కాంగ్రెస్ పార్టీ మనుగడ తెలంగాణ కష్టమవుతుందన్నారు. తెలంగాణలో పార్టీని చంపేయాలనే లక్ష్యంతో కొందరు నేతలు పనిచేస్తున్నట్లు ఆరోపించారు. ఏఐసీసీ నేతలపై జగ్గారెడ్డి వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. జగ్గారెడ్డికి ఆగ్రహం తెప్పించేలా ఎలాంటి నియామకాలు చేపట్టారనే విషయంపై స్పష్టత రావాల్సిఉంది. గతంలోనూ పార్టీలో కొందరు నాయకుల తీరుపై జగ్గారెడ్డి బహిరంగంగా విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. పార్టీలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని బహిరంగంగానే జగ్గారెడ్డి చెబుతుంటారు. దీనిలో భాగంగా ఏఐసీసీ నేతలపై జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సంచలనంగా మారాయి.

**ముక్కుసూటిగా**

ఏ విషయానైన్నా జగ్గారెడ్డి ముక్కుసూటిగా చెబుతారనే పేరుంది. సొంత పార్టీ నేతలపై అప్పుడప్పుడు జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తుంటారు. అవతలివారి స్థాయిని పక్కనపెట్టి మరీ విమర్శలు చేస్తుంటారు. పార్టీపై విపక్షాలు విమర్శలు గుప్పించినా ధీటుగా సమాధానం ఇస్తుంటారు. ప్రస్తుతం సొంత పార్టీ నేతలపైనే ఆయన విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టుల నియామకంలో ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్నవారికి దక్కడం లేదదంటూ జగ్గారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఏఐసీసీ కార్యదర్శి విష్ణు, ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ తమ పనితీరు మార్చుకోవాలని జగ్గారెడ్డి హితవు పలికారు.

# లగచర్ల రైతుకు బేడీపై సీఎం రేవంత్ సీరియస్

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల, పోలేపల్లిలో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై గ్రామస్తులు దాడికి పాల్పడం సంచలనంగా మారింది. ఈ ఘటనలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, ప్రధాన నిందితుడు సురేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అలాగే కలెక్టర్‌పై దాడికి పాల్పడిన కొందరు లగచర్ల రైతులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో రైతు హీర్యానాయక్ ఒకరు. ఈ రైతు ప్రస్తుతం కంది సెంట్రల్ జైలులో ఉన్నాడు. అయితే గత రాత్రి(బుధవారం) హీర్యాకు ఛాతిలో నొప్పి రావడంతో అతడిని జైలు అధికారులు సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈరోజు కూడా మరోసారి వైద్య పరీక్షల నిమిత్తం హీర్యానాయక్‌ను సంగారెడ్డి జనరల్ ఆస్పత్రికి జైలు అధికారులు తీసుకొచ్చారు. అయితే ఆస్పత్రికి



తీసుకువస్తున్న సమయంలో హీర్యా నాయక్ చేతికి బేడీలు ఉన్నాయి. బేడీలతోనే హీర్యానాయక్‌ను పోలీసులు సంగారెడ్డి ఆస్పత్రికి తీసుకొచ్చారు. అంతేకాకుండా బేడీలతో రైతుకు చికిత్స అందజేశారు. ఇప్పుడు ఇది రచ్చకు దారి తీసింది. రైతును బేడీలతో ఎలా తీసుకువస్తారంటూ పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ బేడీల అంశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి చేరడంతో సీఎం సీరియస్ అయ్యారు. వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**హీర్యా నాయక్ ఆరోగ్య పరిస్థితిపై**

హీర్యా నాయక్ ఆరోగ్య పరిస్థితిపై సంగారెడ్డి జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ అనిల్ మీడియాతో మాట్లాడుతూ.. హిర్యనాయక్‌కి రాత్రి ఛాతిలో నొప్పి రావడంతో కంది జైల్ ఆస్పత్రికి తీసుకువచ్చారు రాత్రే ఈసీజీ తీశాం నార్మల్‌గా ఉందని అన్నారు. ఈరోజు ఉదయం మళ్లీ కొన్ని చెక్ అప్‌ల కోసం ఆస్పత్రికి రమ్మని చెప్పమన్నారు. ఉదయం కూడా 2డీ ఈకో, ఈసీజీతో పాటు మిగతా కొన్ని పరీక్షలు చేశామని.. అన్ని నార్మల్‌గానే ఉన్నాయన్నారు. కార్డియాక్‌వలుషేన్ కోసం గాంధీకి రెఫర్ చేశామని.. ప్రస్తుతం వీర్యనాయక్ స్టేబుల్ గానే ఉన్నారని చెప్పారు.. అయిన కూడా సేఫ్ సైడ్ కోసం, కార్డియాలజిస్ట్ ఒపీనియన్ కోసం గాంధీకి రిఫర్ చేశామని అన్నారు. ఇప్పటి వరకు తాము చేసిన ఈసీజీ,2డీ ఈకో టెస్టులో అన్ని నార్మల్ గానే ఉన్నాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ అనిల్ తెలిపారు.

# బీజేపీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. తక్షణమే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్:** బయ్యారం ఉక్కు-తెలంగాణ హక్కు అంటూ తెలంగాణ ఉద్యమ సమయం నుంచి కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తున్నాం ఎమ్మెల్సీ కవిత అన్నారు. 2013లోనే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు కేసీఆర్ లేఖ రాశారని గుర్తుచేశారు. బయ్యారంలో లక్షా 41 వేలకు పైగా ఎకరాల్లో 300 మిలియన్ టన్నులకుపైగా ఐరన్ ఓర్ నిల్వలు ఉన్నాయని చెనప్పారు. అక్కడ ఉక్కు పరిశ్రమ వస్తే స్థానికంగా ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు పెరుగుతాయి అన్నది కేసీఆర్ ఆలోచన అని తెలిపారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో ఉందని, కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా చట్టాన్ని మాత్రం అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. కేంద్రంలో పదేండ్లకు పైగా అధికారంలో ఉన్న బీజేపీ హామీని అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారని వెల్లడించారు. ఐరన్ ఓర్ నాణ్యత నేపథ్యంలో ఉక్కు పరిశ్రమ సాధ్యం కాదని బీజేపీ ప్రభుత్వం సాకు చూపిస్తున్నదని విమర్శించారు. ఇక్కడ ప్లాంట్ ఏర్పాటు సాధ్యం కావడానికి అవసరమైన మరో 100 మిలియన్ టన్నుల ఐరన్ ఓర్‌ను ఛత్తీస్‌గఢ్ నుంచి తీసుకువచ్చేందుకు కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వంతో కేసీఆర్ మాట్లాడారని చెప్పారు. బీజేపీకి తెలంగాణ పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి, ప్రేమ ఉన్నా



తక్షణమే బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కాదని పార్లమెంటు సాక్షిగా తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడం బాధాకరమన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్కరు కూడా స్పందించకపోవడం శోచనీయమని విమర్శించారు. ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గతంలో ఎంపీగా ఉన్న సమయంలో ఉక్కు పరిశ్రమ కోసం డిమాండ్ చేశారని, ఇప్పుడు మాత్రం మాట్లాడటం లేదని చెప్పారు. బీజేపీ ప్రభుత్వంపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయించాలన్నారు.

**కష్టాల కడలిలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు: ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్:** విద్యాలయాల్లో వసతులు కల్పించడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కష్టాల కడలిలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలు కొట్టుమిట్టాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులు దుప్పట్లు లేక చలికి వణికిపోతూ నేలపైనే నిద్రిస్తున్నారని, చన్నీటితో స్నానం చేస్తున్నారన్నారు. ఇది ప్రభుత్వ చేతగానితనానికి, అసమర్థతకు నిదర్శనమని మండిపడ్డారు. కేవలం జగిత్యాల జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఇదే రకమైన పరిస్థితులు ఉన్నాయని చెప్పడంలో సందేహం లేదన్నారు. ఆడబిడ్డలు చదువుతున్న పాఠశాల్లో అన్ని వసతులు కల్పించాలని, తగిన విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం సారంగాపూర్ కస్తూర్బా విద్యాలయంలో తొమ్మిది మంది విద్యార్థినులు అస్వస్థత చెందగా, అందులో ముగ్గురిని స్థానిక దవాఖానకు, మరో ఆరుగురిని జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స అనంతరం కోలుకోవడంతో సాయంత్రం ఇండ్లకు పంపించిన విషయం తెలిసిందే. మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన బాలికల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ జరిగింది. దీంతో 15 మంది విద్యార్థినులు దవాఖానలో చేరారు.

# సౌందర్య బంగ్లా చుట్టూనే మంచు వారి లొల్లి

**హైదరాబాద్ :** మంచు మనోజు కుటుంబలో ఆస్తుల చిచ్చి రచ్చకెక్కింది. గతంలో ఇంట్లోనే ఉన్న ఈ వివాదాలు ఇప్పుడు వీధికెక్కాయి. ముఖ్యంగా మంచు మనోజ్, మోహన్ బాబు లమధ్య ఈ వివాదం తారాస్థాయికి చేరుకుంది.టాలీవుడ్ ఇండస్ట్రీలో మోహన్ బాబకు ప్రత్యేక గుర్తింపు ఉంది. నటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో సినిమాల్లో నటించిన ఆయన రియల్ లైఫ్ లోనూ రాజకీయాల్లో ప్రవేశించారు. పలు సందర్భాల్లో మోహన్ బాబు తన ఫ్యామిలీ గురించి గొప్పగా చెప్పుకునేవారు. తమ కుటుంబం క్రమశిక్షణకు మారుపేరు అనుకునేవారు. కానీ ఇప్పుడు ఆయన కుమారుడు మంచు మనోజ్ తో గొడవలు రావడంతో ఆయన దీనిని తీవ్ర అవమానంగా ఫీలవుతున్నారు. తాజాగా మోహన్ బాబు నివాసం ఉంటున్న వద్దకు మంచు మనోజ్ బౌన్సర్లతో కలిసి వెళ్లారు. ఈ క్రమంలో మోహన్ బాబు నియంత్రణ కోల్పోయి మీడియాపై దాడి చేయడం కలకలం రేపింది. ఈ నేపథ్యంలో అసలు గొడవ ఎందుకు జరుగుతోంది? దేని కోసం మోహన్ బాబు, మంచు మనోజ్ మధ్య వాగ్వాదం ఏర్పడుతుంది? అనే వివరాల్లోకి వెళితే..మంచు మనోజు కుటుంబలో ఆస్తుల చిచ్చి రచ్చకెక్కింది. గతంలో ఇంట్లోనే ఉన్న ఈ వివాదాలు ఇప్పుడు వీధికెక్కాయి. ముఖ్యంగా మంచు మనోజ్, మోహన్ బాబు లమధ్య ఈ వివాదం తారాస్థాయికి చేరుకుంది. ప్రస్తుతం మోహన్ బాబు శంషాబాద్ శివారులోని జల్ పల్లిలోని ఓ లగ్జరీ ఫాంహౌజ్ లో ఉంటున్నారు. అయితే ఈ వివాదం అంతా ఈ బంగ్లా చుట్టేనని అర్థమవుతోంది. మోహన్ బాబుకు చెందిన ఇది తనకే కావాలని మంచు మనోజ్ పట్టుబడుదుతున్నాడు. కానీ అలా కుదరదని మోహన్ బాబు అంటున్నాడు.అయితే ఈ బంగ్లా గురించి తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఎందుకంటే ఇది దివంగత నటి సౌందర్యకు చెందినది. ఆమెకు చెందిన దీనిని మోహన్ బాబు సొంతం చేసుకున్నారు. సౌందర్య చనిపోయిన తరువాత ఆమె కుటుంబ సభ్యులు దీనిని మోహన్ బాబుకు విక్రయించారని కొందరు చెబుతున్నారు. కానీ అక్రమంగా తీసుకున్నారని మరికొందరు వాదిస్తున్నారు. కానీ నిజమేంటో తెలియాల్సి ఉంది. అయితే ఈ ఫాం హస్ విలువ రూ.100 కోట్లు ఉంటుందని సమాచారం. అంతేకాకుండా ఇది లగ్జరీ లెవల్లో ఉండడంతో దీనిని సొంతం చేసుకోవాలని మంచ మనోజ్ పట్టుబడుతున్నాడు.కానీ మోహన్ బాబు మాత్రం తనకున్న ముగ్గరి సంతానానికి సమానంగా ఆస్తులు ప్రకటిస్తానని చెప్పారు. మోహన్ బాబుకు విష్ణుతో పాటు మనోజ్ కుమారులు ఉండుగా కూతురు లక్ష్మి ఉన్నారు. అయితే ఈ గొడవ ఎక్కువగా మంచు మనోజ్, మోహన్ బాబు మధ్యే ఎక్కువగా సాగుతోంది. ఈ విషయంలో ఎవరికి వారే తమదే న్యాయం అని అంటున్నారు. అయితే తాజాగా జరిగిన గొడవలో మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడి చేయడం కలకలం రేపుతోంది. విషయంలో మంచు ఫ్యామిలీ మొత్తానికి నోటీసులు అందినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా మోహన్ బాబు తాజాగా మనోజ్ ను ఉద్దేశించి ఓ ఆడియోను రిలీజ్ చేశారు. కేవలం ఆస్తి కోసం తన పరువు తీస్తున్నావని మనోజ్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వల్ల తల్లి ఆసుప్రతి పాలైందని, ఎవరో చెప్పిన మాటలు విని తండ్రిపై దాడి చేయడం తగదని అన్నారు. ఇక మీడియా ప్రతినిధులపై దాడి చేయడంతో ఆయనపై చర్యలు తీసుకోవాలని కొందరు ఆందోళన చేస్తున్నారు

## ఉద్యోగుల సమయపాలనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

ఫేషియల్ రికగ్నేషన్ విధానంపైనే రోజువారి అటెండెన్స్ నమోదు చేయనున్నారు. గురువారం నుంచి అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఇది వర్తిస్తోంది.

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగుల అటెండెన్స్ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో ప్రధానంగా రాష్ట్ర సచివాలయం పాలన విభాగానికి గుండెకాయ లాంటిది. అయితే కొంత మంది ఉద్యోగులు సమయానికి రావడంలేదని, ఇష్టానుసారంగా వస్తున్నారని, 12 గంటల వరకు కూడా కొంతమంది రావడం లేదని.. ఒక వేళ వచ్చినా.. సాయంత్రం 5 గంటలలోపే తిరిగి వెళ్లిపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్.. మంత్రులు కొందరు తమ శాఖల్లోని ఆకస్మిక తనిఖీలు చేశారు. ఉద్యోగులు సమయానికి రావడంలేదని తేలింది. అలా రాని ఉద్యోగుల నుంచి వివరణ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుని ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ అమలులోకి తీసుకువచ్చింది. ఉద్యోగుల సమయపాలన సెక్రటేరియట్ భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఫేస్ రికగ్నేషన్ అమలు నిర్ణయం తీసుకుంది.

## రైతు హీర్యా నాయక్ ఉగ్రవాదా..? లేక దోపిడీ దొంగనా..

**సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు**



దేశానికి అన్నం పెట్టే రైతన్న చేతికి బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న లగచర్ల రైతుకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకువెళ్లడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ఇంత కంటే దారుణం ఏముంటుందని ప్రశ్నించారు. రైతు హీర్యా నాయక్ ఉగ్రవాదా..? లేక దోపిడీ దొంగనా అని నిలదీశారు. రైతుల పట్ల ఎందుకు ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. వాళ్ళ భూములు గుంజుకుంటారు.. తిరగబడితే అరెస్టులు చేస్తారు.. వాళ్ళను ఉగ్రవాదులుగా భావిస్తూ అత్యంత క్రూరంగా వ్యవహరిస్తారని విమర్శించారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం. ఇదేనా మీ ప్రజాపాలన అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. ముమ్మాటికి మీది ప్రజా కంటక పాలన.. రైతు కంటక పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రేవంత్ రెడ్డి క్రూర మనస్తత్వానికి నిదర్శనం : కేటీఆర్**

గుండె నొప్పి వచ్చిన రైతన్నకు సంకెళ్లు వేయడం దారుణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి క్రూర మనస్తత్వానికి నిదర్శనమని ఆరోపించారు. హీర్యా నాయక్ కి గుండెల్లో నొప్పి వస్తే వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబ సభ్యులకు, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. సకాలంలో ఆసుపత్రికి తరలించకుండా అమానవీయంగా వ్యవహరించిందని విమర్శించారు.

గురువారం ఉదయం రెండోసారి మళ్లీ గుండెపోటు రావడంతో అతడిని సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకువెళ్లారని పేర్కొన్నారు. ఆయనతో పాటు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం కూడా తీవ్రమైన ఇబ్బందుల్లో ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. నాయకుడు పట్నం నరేందర్ రెడ్డి కి అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయని వెల్లడించారు. గుండెపోటు వచ్చిన రైతుకు ప్రభుత్వం స్ట్రెచర్ మీదనో, అంబులెన్స్ మీదనో తీసుకురావాల్సి ఉండగా బేడీలు వేసి తీసుకురావడం శోచనీయమని అన్నారు. రాజ్యాంగంలోని 14, 16, 19 ఆర్టికల్స్ ప్రకారం వారి హక్కులను హరించడమే నని స్పష్టం చేశారు. నూతన క్రిమినల్ చట్టం బిఎన్ఎస్ఎస్ ప్రకారం కూడా, పోలీస్ మాన్యువల్స్, జైల్ మాన్యువల్స్ ప్రకారం అండర్ ట్రయల్స్ ఖైదీల హక్కులను హరించడమేనని వెల్లడించారు

## మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌దే నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి



ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని చెప్పారు. హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదని స్పష్టం చేశారు. ఎవరు చెరువులను ఆక్రమించిన వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించామని అన్నారు. రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుందని మల్లు భట్టి విక్రమార్క వివరించారు.

తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్ మార్చారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో రూ.64 వేల కోట్ల అసలు వడ్డీ కట్టామని తెలిపారు. రాష్టం ఏర్పడే నాటికి ఏడాదికి రూ.6400 కోట్లు ఉంటే ఇప్పుడు ఏడాదికే రూ.64 వేల కోట్లు కట్టాల్సి వచ్చిందనిమల్లు భట్టి విక్రమార్కతెలిపారు. తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది అందుకే ప్రచారంలో వెనుకబడ్డమని అన్నారు. పదేళ్ల తర్వాత హాస్టళ్లకు ఇచ్చే డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డిసెంబర్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ పాలన కంటే మెరుగైన పాలన తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి సహకరించండి



-మొదటిపేజీ తరువాయి

మంత్రులకు వినతిపత్రాలు అందించనున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకంపైన కేంద్ర పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రాష్ట్రానికి కేటాయించిన కోటా నిధులు మంజూరు చేయాలని కోరనున్నట్లు తెలుస్తోంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.